www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







కాంగ్రెస్ అగ్రనేత,లోక సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి శంషాబాద్ ఎయిర్పోర్ట్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో కలిసి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు.

యాదాద్రి భువనగిరి | ఆదివారం 14, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 203 | పేజీలు: 08 | వెల: 5/

## వసూళ్లు మానుకోండి..

- ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్ళు
- హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆగ్రహం



**హైదరాబాద్,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు .ప్రభుత్వ అవకాశాలను వాడుకుని ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు..

మిగతా 2లో..

## నేడు రెండో విడత పంచాయితీ పోరు

- 3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక
- దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**హైదరాబాద్,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు.

మిగతా 2లో..




## ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

- మెస్సీతో కలిసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్
- అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం
- మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సీఎం రేవంత్
- మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

**హైదరాబాద్,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా శనివారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చారు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని కలిశారు. ఈ కార్యక్రమం తర్వాత మెస్సీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. మెస్సీ అపర్ణ, రేవంత్ సింగరేణి జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ

మిగతా 2లో..



## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

- ఎపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు



**హైదరాబాద్,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు

మిగతా 2లో..

## తిరువనంతపురంలో కాషాయ జెండా

- కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం
- 101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ
- కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు : ప్రధాని
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన
- పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ




**తిరువనంతపురం,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో

మిగతా 2లో..




## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

- పోలీసుల మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్,డిసెంబరు13 (వార్త వేదిక సూర్య):** న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు.. వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్‌లు ముందుగానే అనుమతి తీసుకోవలని పోలీసులు తెలిపారు. వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అని వెల్లడించారు.. పోలీసులు ప్రకటన ప్రకారం.. రాత్రి 10 గంటల తర్వాత అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు.. ఇండోర్ కార్యక్రమాలు మాత్రమే రాత్రి 1 గంట వరకు నిర్వహించవచ్చు? మైనర్లకు ప్రవేశం నిషేధము.. డ్రగ్స్, అశ్లీల కార్యక్రమాలు, ్గ రేవర్స్‌కు పూర్తిగా నిషేధం విధిస్తున్నారు.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా, క్రమబద్ధంగా జరగాలి.. నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకారించాలని పేర్కొన్నారు.

## ఈవెంట్ మేనేజేర్‌లా రేవంత్ వ్యవహారం..!

- సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఆటలా?
- కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి
- బండి పిఆర్‌వో పోస్టుపై ఈటల ఆగ్రహం

**హనుమకొండ,డిసెంబరు13 (వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు



ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు.

మిగతా 2లో..



## రాష్ట్రంలో బిజెపికి అంత సీన్ లేదు..!

- సర్పంచ్ ఎన్నికల్లో బిజెపికన్నా ఇండిపెండెంట్‌లే ఎక్కువ
- జూబ్లీహిల్స్‌లో అయితే డిపాజిటే రాలేదు
- మాజీ ఎంపీ వి.హనుమంత రావు

**హైదరాబాద్,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో బిజెపికి అంత సీన్ లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంత రావు కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రధానమంత్రే ఇటీవల వారిని మందలించారని అన్నారు. ఇక.. సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ కంటే ఇండిపెండెంట్ అభ్యర్థులే ఎక్కువ చోట్ల విజయం సాధిస్తున్నారని కాంగ్రెస్ నేత విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ డిపాజిట్ కోల్పోయిందన్నారు. బిసి రిజర్వేషన్లపై మాట్లాడుతూ... బీజేపీ ఎంపీలంతా తమను తీసుకెళ్లాలని, న్యాయం చేయాలని కోరారు. విషయమై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తమను ప్రధానమంత్రి దగ్గరకు తీసుకెళ్తే అంతా కలిసి వస్తామని ఈ సందర్భంగా హనుమంత రావు అన్నారు.

మిగతా 2లో..

## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

- కలుషిత ఆహారం కేసులు కనిపించడం లేదా
- మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?
- సీఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం

**హైదరాబాద్,డిసెంబరు13 (వార్త వేదిక సూర్య):** రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా



రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ప్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఫుట్‌బాల్ ఆడిన రేవంత్ మనుమడు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనవడు అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీతో కలిసి ఫుట్‌బాల్ ఆడా రు. రేవంత్ రెడ్డి పక్కన నిలబడి సూచనలు చేస్తూ సరదాగా కాసేపు మనవడితో ఆడిం చారు. ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌కు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ హాజర య్యారు. మ్యాచ్ తిలకించేం దుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భార్య గీతారెడ్డిని, రాహుల్ గాంధీ పలకరిం చారు. మ్యాచ్ ముగిసిన అనం తరం రేవంత్ రెడ్డి మాట్లా డుతూ, మెస్సీకి తెలంగాణ స్వాగతం పలుకుతోందని అన్నారు. "నౌ తెలంగాణ ఈజ్ రైజింగ్, కమ్ జాయిన్ ది రైజ్" అంటూ నినదించారు.

# తెలుగు ప్రజలను కలవడం సంతోషంగా ఉంది

**- ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ**

హైదరాబాద్: నగరానికి వచ్చి తెలుగు ప్రజలను కలవడం చాలా సంతోషంగా ఉందని ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ అన్నారు. తెలుగు ప్రజలు చూపిన అభిమానం తనకు ఎంతో శక్తిని ఇచ్చిందని పేర్కొన్నా రు. ఉప్పల్ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. మెస్సీ అపర్ణ మెస్సీ జట్టు తరఫున, రేవంత్ రెడ్డి సింగరేణి ఆర్ఆర్ జట్టు తరఫున ఆడారు. ఈ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్ జట్టు 4-2 గోల్స్ తేడాతో అపర్ణ మెస్సీ



జట్టుపై విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం సింగరేణి ఆర్ఆర్ జట్టుకు మెస్సీ ట్రోఫీని అందించగా, అపర్ణ మెస్సీ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహుమతి ప్రదానం చేశారు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు మెస్సీ పేరుతో ఉన్న జెర్సీని లియోనల్ మెస్సీ అందజేశారు.

# రాష్ట్రంలో బిజెపికి అంత సీన్ లేదు..!

(మొదటి పేజీ తరువాయి)

తాను గతంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసి జనగణనలో కులగణన చేయాలని కోరినట్టు ఆయన తెలిపారు. ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖనూ ఏర్పాటుచేయాలని అభ్యర్థించినట్టు కూడా హనుమంత రావు చెప్పారు. ఈ విషయమై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. పాదయాత్రలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బీసీల సమస్యలు తెలుసుకున్నారన్నారు. 'జనగణనలో కులాల వారిగా లెక్కలు తెలుస్తామని రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. బాపూజీ రోజ్ గార్ యోజనను ప్రధాని మోదీ.. మన్‌రేగా అని పేరు మార్చారు. వెనుకబడిన కులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. అప్పుడు ఓబీసీలం ఏమీ మాట్లాడ లేదు. జనగణన కోసం ప్రభుత్వం రూ.11,700 కోట్లు కేటాయించింది. జనాభాలో 56 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఉన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఓబీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది. ఓబీసీలలో ఎంతో మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు.. వారెందుకు మాట్లాడ్డం లేదు? తెలంగాణ బీజేపీ నేతలు గెలిచి కూడా ఏమీ చేయడంలేదని మోదీ ఇటీవల అన్నారు. 9వ షెడ్యూల్‌లో అయినా ఓబీసీలకు రిజర్వేషన్లు పెంచాలి' అని హనుమంత రావు చెప్పారు.

# ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

(మొదటి పేజీ తరువాయి)

మ్యాచును తిలకించారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్‌లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రాగానే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పెనాల్టీ షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం రేవంత్ తన మనువడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్ మనువడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం తన మనువడితో కలిసి సీఎం రేవంత్ మెస్సీతో ఫొటో దిగారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మ్యాచ్ అనంతరం అతడితో కలిసి ఫొటో దిగారు. ఇక, తన కోసం వచ్చిన ప్రేక్షకులకు స్టేడియం చుట్టూ తిరుగుతూ మెస్సీ అభివాదం చేశారు. దీంతో ఉప్పల్ స్టేడియం మొత్తం మెస్సీ నామస్మరణతో మోరుమోగిపోయింది. మొత్తానికి మెస్సీ హైదరాబాద్ పర్యటన విజయవంతంగా ముగిసింది.



# వసూళ్లు మానుకోండి..

(మొదటి పేజీ తరువాయి)

అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడు తున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. తాజాగాఅమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. సీపీ సజ్జనార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని వినియోగించుకుని.. గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు. తమ చేష్టలతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అడిషనల్ ఏడీజీ చారు సిన్హా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సజ్జనార్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయని.. వారి మధ్య రాజుకుంటున్న ఆధిపత్య పోరు.. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాక, ప్రాణ నష్టానికి కూడా దారితీస్తున్నాయని సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ట్రాన్స్‌జెండర్ల మీద.. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.మరీ ముఖ్యంగా వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు గుంపుగా ఇళ్లపైకి వెళ్లి జనాలను ఇబ్బంది పెట్టడమే కాక.. వారి వద్ద నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇకపై ట్రాన్స్‌జెండర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. అనంతరం ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికి గాను మహిళా భద్రతా విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వారిని ఎవరైనా వేధింపులకు గురిచేసినా.. వెంటనే ఈ వింగ్‌ను సంప్రదించవచ్చని చారు సిన్హా తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.


# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

(మొదటి పేజీ తరువాయి)

దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత




ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డ బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు.ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.



# ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు మెస్సీ

**ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రత్యేక అతిథులతో భేటీ**

హైదరాబాద్,డిసెంబర్13(వార్త వేదిక సూర్య): గోట్ ఇండియా టూర్ 2025'లో భాగంగా ప్రపంచ ఫుట్‌బాల్ లెజెండ్ లియోనల్ మెస్సీ శనివారం హైదరాబాద్‌కి చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయిన మెస్సీకి అభిమానులు, అధికారులు అపూర్వ స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా చారిత్రక ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్న మెస్సీ, అగ్రశ్రేణి అతిథులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు.

ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో మెస్సీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఫొటో సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని మెస్సీతో ముచ్చటించారు. ఇటువంటి చారిత్రక రాజప్రాసాదంలో ప్రపంచ క్రీడా దిగ్గజం అడుగుపెట్టడంతో నగరంలో సరికొత్త సందడి నెలకొంది. ప్యాలెస్ కార్యక్రమం అనంతరం, మెస్సీ నేరుగా ఉప్పల్ స్టేడియంకు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన హై-వోల్టేజ్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఆయన పాల్గొన్నారు. మెస్సీని చూడటానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో స్టేడియం కిక్కిరిసిపోయింది. ముఖ్యంగా, 'జెర్సీ నంబర్ 10' ధరించిన అభిమానులు ఉప్పల్ స్టేడియాన్ని నీలి-తెలుపు రంగుల సంద్రంగా మార్చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కూడా పాల్గొని ఆటగాళ్లను, అభిమానులను ఉత్సాహరిచారు.

# రాహుల్, సిద్దూ ఇద్దరూ ఇద్దరే

**పనిచేయకుండా ప్రధాని, సిఎం కావాలనుకుంటారు**

**పంజాబ్ సిఎం భగవంత్ మాన్ విమర్శలు**

చండీఘడ్,డిసెంబర్13(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు మాజీ క్రికెటర్ నవ్‌జోత్ సింగ్ సిద్దూలపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఇద్దరు నేతల్లో ఒకే విధమైన సమస్య ఉందన్నారు. వీరు క్షేత్రస్థాయిలో పనిచేయకున్నా ఉన్నత స్థాయి పదవుల కోసం ఆరాటపడుతున్నారని విమర్శించారు. నన్ను ప్రధానమంత్రి చేయండి.. ప్రజల కోసం ఏదో ఒకటి చేస్తా అని రాహుల్ గాంధీ చెబుతుంటారు. కానీ, ముందు మీరు ఏదో ఒకటి చేయండి.. అప్పుడు మిమ్మల్ని ప్రధానిని చేస్తామని ప్రజలు ఆయన్ను ప్రశ్నిస్తున్నారు. నవ్‌జోత్ సింగ్ సిద్దూతోనూ ఇదే సమస్య. తనను సీఎం చేస్తే పంజాబ్ కోసం ఏదో ఒకటి చేస్తానని అంటున్నారు అని భగవంత్ మాన్ పేర్కొన్నారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సిద్దూ మంత్రిగా ఉన్నప్పటికీ.. ప్రజా సంక్షేమం కోసం ఏమీ చేయలేదని ముఖ్యమంత్రి మాన్ ఆరోపించారు. ఆ తర్వాత కీలక మంత్రిత్వ శాఖను అప్పగించినప్పటికీ బాధ్యతలు సరిగ్గా నెరవేర్చలేదని విమర్శించారు. దాదాపు ఆరు నెలల పాటు ఆయన శాఖకు చెందిన దస్త్రాలపై సంతకాలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అమరీందర్ సింగ్ చెప్పిన విషయాన్ని మాన్ గుర్తుచేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా సిద్దూను కాంగ్రెస్ ప్రకటిస్తే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటారని ఆయన సతీమణి నవ్‌జోత్ కౌర్ సిద్దూ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. ఏ పార్టీకి నిధులు సమకూర్చేందుకు తమ వద్ద డబ్బుల్లేవని, తాము అధికారంలోకి వస్తే మాత్రం పంజాబ్‌ను బంగారు రాష్ట్రంగా మారుస్తామని ఆమె చెప్పిన నేపథ్యంలో మాన్ ఈ విమర్శలు చేశారు.



# నేడు రెండో విడత పంచాయితీ పోరు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు



జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు.

తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేశాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

# నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

(మొదటి పేజీ తరువాయి)

విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు.2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్-కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

# తిరువనంతపురంలో కాషాయ జెండా

(మొదటి పేజీ తరువాయి)

ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.






## వెంకటమ్మ మల్లయ్య గౌడ్‌కు మనోధైర్యం నింపిన కొప్పుల హరిదీప్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 13 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో ఇటీవల సర్పంచ్ ఎన్నికలు జరిగిన సందర్భంగా సర్పంచ్‌గా పోటీ చేసిన నోముల వెంక టమ్మ మల్లయ్య గౌడ్ పోరాడి ఓడిన నేపథ్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి వారికి గుండెధైర్యం నింపారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపోటములు సహజం మీకు పార్టీ, నాయకులు, కార్యకర్తలు,మేము అండగా ఉంటాం మీరు ఓడిన ఊరి ప్రజలకు ఏదో ఒక రూపంలో సేవ,సహాయం చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,యాస ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు లాగ్గాని రమేష్,కోడిమేల యాదగిరి, గడ్డం దశరథ,శంతన్ రాజు,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, నోముల రాజు,శ్రీనివాస్, మంజుల,రవీందర్, మత్యగిరి,స్వామి,మల్లికార్జున్, లింగస్వామి, మల్లేష్, నవీన్, ఉదేశ్, హరికృష్ణ,సందీప్, మధు,జానీ,అరుణ్,శుశాంత్,యూత్,విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా ...

### భీమనపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి పాండు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):** తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని భీమనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి పాండు అన్నారు. శనివారం భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు. తన కేటాయించిన ఉంగరం గుర్తుకు అమూల్యమైన ఓటు వేయాలని కోరారు.



## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

### ధర్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి సామ రవీందర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):**



ప్రజలు ఆశీర్వదించి, ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని ధర్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి సామ రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం భూదాన్ పోచంపల్లి మండలం ధర్మా రెడ్డిపల్లి గ్రామంలో ఆయన మాట్లాడారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా తగిన చర్యలు తీసుకుంటానని, మరోసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు. సమావేశంలో నాయకులు సామజంగారెడ్డి, సూర్వి కాటంరాజు , కళ్లెం జంగారెడ్డి, పడమటి బుచ్చిరెడ్డి, మేకల బాల్ రెడ్డి, బాణాల సత్తిరెడ్డి, కాటేపల్లి బుచ్చయ్య గౌడ్, వార్డ్ మెంబర్లు, పార్టీ శ్రేణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బాలలచే ప్రచారం చేయిస్తున్న అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలి

### బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్

**భువనగిరి, డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బాలలచే ప్రచారం చేస్తూ, వారి హక్కులకు భంగం కలిగించే అభ్యర్థులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్



చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మోట కొండూరు మండలం ఆరెగూడెం లో కాంగ్రెస్, సిపిఎం పార్టీలు బలపరిచిన అభ్యర్థి "పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్" గ్రామ సర్పంచ్ గా బరిలో ఉండి (కత్తెర గుర్తు తో) ఓటర్లను ప్రభావితం చేయడానికి పిల్లలచే ప్రచారం చేయిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సంఘటన పై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వెంటనే సమగ్ర విచారణ జరిపించి పిల్లలచే ప్రచారం చేయిస్తున్న అభ్యర్థి పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, జిల్లాలో ఎవరు కూడా పిల్లలతో ఎన్నికల్లో ప్రచారం చేసినా, బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.





## గ్రామాలలో ఊపందుకున్న ఇంటింటి ప్రచారం

**మోత్కూరు, డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని పనక బండ, పాలడుగు, సదర్శాపురం, ముషిపట్ల , దాచారంతోపాటు అన్ని గ్రామాలలో సర్పంచ్, వార్డు మెంబర్లు అభ్యర్థులు ఇంటింటికి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తమ గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని శపథం చేస్తున్నారు. పనక బండలో బిజెపి బల పర్చిన బి.ఆర్.ఎస్. సర్పంచ్ అభ్యర్థి లోతుకుంట రేణుక అనిల్ శనివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. తనకు కేటా యించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలనుకోరారు. అదే విధంగా పాలడుగు గ్రామంలో బిఎస్పి నుండి పోటీ చేస్తున్న నిమ్మల సురేష్‌ముదిరాజ్ ఇంటింటికి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దతప్పగూడెంలో కాంగ్రెస్ పార్టీ బల పర్చిన సర్పంచ్ అభ్యర్థి గుండు యాదగిరి ఇంటిం టికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి యాదగిరి మాట్లాడుతూ తనని గెలిపిస్తే దత్తప్ప గూడెం గ్రామాన్ని అభివృద్ధి పథకంలో ముందు తీసుకుపోతానని పేర్కొన్నారు.ఆ"యా కార్యక్రమా లలో వార్డు సభ్యులు బత్తిని మల్లేష్, రాధారపు మల్లేశం, లోతుకుంట మంజుల, బొటిక ధనం జయ్, బత్తిని కౌసల్య, ఓర్సు ఎల్లమ్మ, పైళ్ళ మహా లక్ష్మి , వద్దేపల్లి యాదగిరి , బి.ఆర్.ఎస్. మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, లోతుకుంట స్వామి , బత్తిని తిరుమలేష్, పైళ్ల రమేష్, బత్తిని సోమయ్య , పొన్నె బోయిన మత్స్యగిరి , వల్లమాల మహేందర్, బత్తిని రాము, జినుకల శివ, బత్తిని నవీన్, జినుకల నాగరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ , మండల నాయకులు బందారు వెంకట్ రెడ్డి, బొమ్మగాని ఉప్పలయ్య శేఖర్ తదితరులు ,తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి..


### గ్రామాలను అభివృద్ధి చేస్తా..
### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య
### మోటకొండూరు మండలంలో పలు గ్రామాల్లో ప్రచారం

**మోటకొండూరు, డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని గ్రామాలైన అరెగూడెం పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్, దిల్వార్పూర్ గొలన ఆంజనేయులు,ఇక్కుర్తి కందుల స్వామి, మాటూరు జెన్నె సిద్దులు, తెరాల మంత్రి లత స్వామి, అమ్మనబోలు క్యాసాగల్ల సునీతా మల్లేష్ , చామపూర్ వాకిటి లింగ రెడ్డి,చందేపల్లి బోట్ల నగేష్,చాడ ఆకుల శ్రీను, ముత్తిరెడ్డీగూడెం బుడిగే బాలరాజు, నాంచారిపేట కల్లూరి సత్యనారాయణ గౌడ్ లకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏండ్లుగా బి అర్ ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి కి నోచుకోలేదని అన్నారు .కాంగ్రెస్ ప్రజా పాలన వచ్చిన వెంటనే నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు,ఉచిత విద్యుత్, రుణమాఫి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచ్,వార్డు మెంబర్ లుగా గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి అవుతుందని అన్నారు . కాంగ్రెస్ పార్టీకి బారి మెజారిటీ ఇచ్చి అభ్యర్థులు గెలిపిస్తే మండలంలోని పలు గ్రామాలకు దత్తత తీసుకుని అభివృద్ధి చేస్త అని హామీ ఇచ్చారు .మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారానికి బిర్ల ఐలయ్య కి గ్రామస్తులు,మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్,మండల అధ్యక్షుడు గంగపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు,సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు బోయినీ జాన్సి, అమ్మనబోల్ అద్యక్షుడు శీల బాలకృష్ణ యాదవ్, క్యాసగల్ల చందు, చాడ శశిధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పగిరి ప్రదక్షిణతో కోర్కెలు తీరడంతో పాటు మానసిక ప్రశాంతత

### ఆలయ అర్చకులు పాలెపు జయ రామ శర్మ

**కోరుట్ల, డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):** కోరుట్ల అయ్యప్పగుట్టపై గల శ్రీ జ్ఞాన సరస్వతి శనేశ్వర సహిత అయ్యప్ప స్వామి దేవాలయం లో శనివారం అయ్యప్ప ఉత్తర నక్షత్రం పురస్కరించుకొని గిరి ప్రదక్షణ చేయడం ద్వారా కోరిన కోర్కెలను తీర్చుకొని మానసిక ప్రశాంతత పొందగలుగుతారని అర్చకులు పాలెపు జయరామ శర్మ పేర్కొన్నారు. ఎవరైతే భక్తి పారవశ్యంతో స్వామివారిని నమ్ముకుని ఉత్తర నక్షత్రం వేల గిరి ప్రదక్షణ నిర్వహించి సాయంకాలం ఇంటిలో నేతి దీపం వెలిగించి స్వామివారికి శనగపప్పు నైవేద్యం సమర్పించి సంకల్పం తీసుకుంటారో వారి కోర్కెలు తీర్చడంతోపాటు మానసిక ప్రశాంతత పొందుతారని అర్చకులు రాము శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి శాశ్వత అధ్యక్షులు చిద్రాల నారాయణ గురుస్వామి, ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన ఉత్తర నక్షత్ర గిరి ప్రదక్షిణలో ముందుగా అయ్యప్ప స్వామికి



పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక అర్చన పూజల అనంతరం అయ్యప్ప దీక్ష స్వాములతో పాటు సాధారణ భక్తులు అయ్యప్ప నామస్మరణతో గోమాతల తో కలిసి కాషాయ జెండాలు ఎత్తుకుని స్వామియే శరణమయ్యప్ప, హర హర శంకర జయ జయ శంకర నినాదాలతో గిరి ప్రదక్షణ నిర్వహించగా ఆలయ ప్రాంతాలు భక్తి పారవశంతో పండగ వాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధ్యక్షులు మాట్లాడుతూ కోరుట్ల



పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ఇంత అద్భుతమైన అయ్యప్పగుట్టపై గల ఆలయాలను సందర్శించి గిరి ప్రదక్షణలో పాల్గొనడం వలన స్వామి వారి ఆశీస్సులతో అనేక రకాలైన కోరికలు నెరవేరడంతో పాటు సకల శుభాలు కలుగుతాయని రాబోయే ఉత్తర నక్షత్ర సమయంలో పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తా.."

**మోత్కూరు, (అడ్డగూడూరు) డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):** తనను ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వండి, గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అడ్డగూడూరు మేజర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పూజారి వనజ సైదులు గౌడ్ అన్నారు. శనివారంనాడు అడ్డగూడూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

తనను ఎన్నికల్లో గెలిపిస్తే అడ్డ గూడూరు గ్రామంలో ప్రధానంగా కోతుల సమస్య , కుక్కల బెడద లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు . గ్రామంలో డ్రైనేజీ , సీసీ రోడ్లు ,వీధిలైట్లు వేయిస్తానని చెప్పారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూనే గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.. గ్రామపంచాయతీ నిధులు గ్రామ అభివృద్ధికి ఉపయోగపడేలా




నిర్వర్తిస్తానని అన్నారు.

ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్ రెడ్డి, దాసరి బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి, సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, బాబు మహాజన్,తుప్పతి మల్లయ్య, పయ్యావుల మహేష్, బాలెంల అరవింద్, బాలెంల రామకృష్ణ , వార్డు సభ్యులు కంచి మత్స్య గిరి , లోకేష్ , పూజారి నాగరాజు , సురేష్ , బాలెంల అవినాష్ , పయ్యావుల మత్స్యగిరి , గోదలి ధనమ్మ , మహిళలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరుకి సేవ చేసే భాగ్యం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు

### -బీసు ధనలక్ష్మీ చందర్ గౌడ్

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా నాకు ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా గెలిపించిన అందరికీ పేరుపేరునా ఆత్మకూరు గ్రామ ప్రజలందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన నూతన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్.అనంతరం వారు మాట్లాడుతూ మన గ్రామాభివృద్ధి, శుభ్రత, పారదర్శక పాలన కోసం మీరు నాపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ విజయం వ్యక్తిగతం కాదు ఇది మన గ్రామ ప్రజల ఆశయాల విజయం. మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదాలు, మద్దతుతోనే ఈ విజయాన్ని సాధించగలిగాను. ఎవరినీ తారుమారు చేయకుండా, అందరికీ సమాన న్యాయం చేస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని,గ్రామ అభివృద్ధిలో మీరందరూ నాకు సహకరిస్తారని కోరుకుంటున్నా.అదేవిధంగా నా కోసం అహర్నిశలు కష్టపడి నన్ను గెలిపించిన వారందరు కూడా మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అని అన్నారు.



# ఓ యువత మేలుకో...
# ఓటు వేసే ముందు ఆలోచించుకో...

**మోత్కూరు, డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):**
ఎన్నికలు ఏదైనా ఓటు వేసే ముందు ప్రజలు, ప్రధానంగా యువత డబ్బు, మద్యం పై ఏలాంటివి ఆలోచించకుండా ప్రజా సమస్యలనే గుర్తించి ముందుకు సాగాలి. ఓటు వేశాక ఐదేళ్లు బాధ బాధపడే ముందు ఆ ఓటు విలువ ఏందో ప్రధానంగా గుర్తించాలి. ఈ ఒక్క వాక్యంలోనే ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటరు యొక్క సారాంశం బాధ్యత దాగి ఉంది. మన ఓటు గుర్తు కాదు....అది మన భవిష్యత్ ను రూపొదించే శక్తివంతమైన ఆయుధం.. ఒకసారి బ్యాలెట్ బటన్ నొక్కిన తర్వాత , బ్యాలెట్ పేపర్ డబ్బాలో వేసిన తర్వాత మన చేతిలో ఏమీ ఉండదు. మిలిగేది ఐదేళ్ల పరిపాలన మాత్రమే...ఓటు అంటే మన ప్రజాప్రతినిధి ఎవరో మనమే నిర్ణయించుకునే చక్కటి అవకాశం. ఇక్కడ ఏ మాత్రం పొరపాటు ప్రలోభాలకు లోనైనా సేవకుడు కాస్తా నాయకుడు (యజమాని) గా మారి మనమీదనే ఎక్కి స్వారీ చేస్తాడు. ఒక్క ఓటు పెద్ద మార్పు తీసుకొస్తుందని చరిత్ర ఎన్నో సార్లు నిరూపించింది. ఈ క్రమంలోనే 2014 లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఓ అసెంబ్లీ స్థానంలో గెలుపు , ఓటమి కేవలం 13 ఓట్ల తోనే నిరూపించింది. ఆ 13మంది ఓటర్లు ఆ రోజు ఇంట్లో ఉండి ఉంటే ప్రభుత్వమే మారిపోయేది .


ఓటు వేసేటప్పుడు ఆ ప్రాంతంలో ప్రధానంగా సమస్యలను గుర్తించాలి.

**ఆలోచించి ఎందుకు ఓటేయాలో తెలుసా.....**

చాలామంది ఓటర్లు ఇప్పటికీ జాతి, మతం, డబ్బు , మద్యం, బిర్యాని, ప్యాకెట్ కోసం ఓటు వేస్తున్నారు. ఐదేళ్ల కోసారి వస్తున్న ఆఫర్లను అందిన కాడికి ఉపయోగించుకుంటున్నారు. కానీ...ఆ ఐదేళ్లు రోడ్లు లేకపోతే, నీళ్లు రాకపోతే ఉద్యోగాలు లేకపోతే నిత్యావసర ధరలు ఆకాశాన్నంటితే మనం అనుకున్న వాళ్లను మాత్రమే తప్పా...ఎవరిని నిందించగలం. జనరల్ స్థానాల ఎన్నికల్లో కొన్నిచోట ఓటర్లకు 5000, 10000 రూపాయలు వరకు మరి కొన్ని స్థానాలలో 1000నుంచి 3000 రూపాయలు వరకు ఇచ్చి కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తుంటాయి...

ప్రధానంగా పాఠశాలలు , ఆస్పత్రులు, విద్యుత్, ఏ స్థితిలో ఉన్నాయా గుర్తించాలి. పోటీ చేసే అభ్యర్థి అతనిపై ఏమైనా కేసులు ఉన్నాయా.... గతంలో ఏమి చేశాడు... ఆ యా పార్టీలో ఎం మేనిఫెస్టో ఎం హామీలు ఇస్తున్నారు.. ? గతంలో హామీలు నెర వేర్చారా...? అన్ని విషయాలను దీర్ఘ కాలిక దృష్టిలో చూసి, యువత అన్ని వర్గాల ప్రజలు డబ్బు , మద్యం బీరు, బిర్యాని కంటే విద్య, వైద్య, ఉపాధి, ఆరోగ్యం అభివృద్ధి ముఖ్యమని ఆలోచించవాల్సిన సమయం ఆసన్నమైంది. మీ ఓటు, మీ గొంతు, మీ భవిష్యత్ ఎవరికైనా, దేనికైనా అమ్ముకోకుండా నిజాయితీగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఎన్నిక రోజు మీ ఇంటి ముందు బయటపడి మీ బాధ్యత సమర్ధవంతంగా నిర్వర్తించండి. మీరు ఓటు వేయకపోతే దుష్ట పాలనకు అడ్డుకోలేం....మీ ఓటు తప్పుగా వేస్తే మీరు మీకే ఐదేళ్ల వరకు శిక్ష విధించుకున్నట్లు లెక్కనే.....కదా.... తస్మాత్ జాగ్రత్త......మీ స్వచ్ఛమైన ఓటు తో చక్కటి పరిపాలన అందించుటకు కృషి చేయాల్సిన బాధ్యత మీ మీదనే ఉంది సుమా.....





# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి పరుస్తా...

**మోత్కూరు,డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని సదర్శాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి వర్రె హరిప్రసాద్ శనివారం నాడు ఇంటింటికి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామంలో ప్రతినిత్యం అందుబాటులో ఉండే తనకు సర్పంచ్‌గా గెలిపించినట్లయితే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. తన కేటాయించిన బ్యాట్ గుర్తుకే తమ అమూల్యమైన ఓటును వేయాలని ప్రజలకు హరిప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీశైలం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.






# మహేశ్వరంలో దూసుకుపోతున్న
# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్

**మహేశ్వరం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న హస్తం**

**మహేశ్వరం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా : కాకి ఈశ్వర్ ముదిరాజ్**

**మహేశ్వరం, డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం ప్రజలకు అండగా ఉంటూ వారికి సేవ చేయడమే నా లక్ష్యం అని మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ అన్నారు.
మహేశ్వరంలో ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయడమే నా లక్ష్యమంటూ ప్రచారం చేస్తూ ప్రజలతో మామేకమై ఆప్యాయంగా పలకరిస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. దేశం ఇందిరమ్మ రాజ్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందింది, నన్ను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పనిచేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు.
గ్రామంలో సమస్యలు పరిష్కారం చేస్తానని అన్నారు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సహకారంతో బారిగా నిధులు తీసుకొచ్చే అభివృద్ధి చేస్తానని కాకి ఈశ్వర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తూ గ్రామాభివృద్ధికి ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా అన్ని విధాలుగా అండగా ఉంటూ వారిని ఆదుకుంటానని అన్నారు. మహేశ్వరంలో ఇల్లులు తిరుగుతూ ప్రజలను ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..

**మహేశ్వరం గ్రామ బీజేపీ సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్**

**మహేశ్వరంలో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్న సుదర్శన్ యాదవ్**

**ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రచారం**

**మహేశ్వరం, డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):**
నియోజకవర్గంలోనే మహేశ్వరాన్ని ఆదర్శమైన గ్రామంగా తీర్చిదిద్దుతా అని మహేశ్వరం బిజెపి సర్పంచ్ అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పొతర్ల సుదర్శన్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం గ్రామంలో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ అక్క తమ్ముడు చెల్లి బాబాయ్ పలకరిస్తూ వినూత్నంగా ప్రచారాన్ని సుదర్శన్ యాదవ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ యాదవ్ మాట్లాడుతూ మహేశ్వరం గ్రామాన్ని నియోజకవర్గంలోని ఆదర్శవంతమైన గ్రామము తీర్చిదిద్దడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యలను తీర్చడానికి కృషిచేసి గ్రామాన్ని అని రంగాలలో ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిస్తే కేంద్రం నిధులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజా సమస్యలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు సమస్యలను నా సమస్యలుగా భావించి పరిష్కారం చేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహేశ్వరానికి తీసుకొచ్చి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేస్తూ సర్పంచి అభ్యర్థి గుర్తు ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సుదర్శన్ యాదవ్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.








# ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్ష

**మోత్కూరు, డిసెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):**
2025–2026 6వ తరగతి విద్యా సంవత్సరం చేరాలనుకునే విద్యార్థులకు శనివారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవోదయ పరీక్ష నిర్వహించారు. 71 మంది విద్యార్థులకు కావాల్సి ఉండగా , 55 మంది హాజరయ్యారని,16 మంది గైర్హాజయారని చీఫ్ సూపరింటెంట్ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ పరీక్షకు మోత్కూరు,గుండాల, ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు మండలాల విద్యార్థులు హాజరు కాగా ప్రశాంతంగా ముగిసిందన్నారు.

# నూతన సర్పంచ్‌లకు సన్మానం

**గట్టుప్పల, డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):**
గట్టుప్పల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన గట్టుప్పల సర్పంచ్ నామని జగన్నాథం అంతంపేట సర్పంచ్ చందా శ్రీలత వెంకటేశంలను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎస్ పురుషోత్తం, గౌరవ అధ్యక్షుడు స్వామి, నరేందర్, వెంకటేశం, లక్ష్మయ్య, రాజు, నరేష్, సురేష్, రవి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ర్యాలీలు, సభలు నిర్వహించవద్దు

**- గట్టుప్పల ఎస్సై సంజీవరెడ్డి**

**గట్టుప్పల, డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):**
గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించవద్దని గట్టుప్పల్ ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు మూడు విడతలుగా జరుగుతు న్నందున ఈనెల 17 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, గెలుపొందిన అభ్యర్థులు ఎలాంటి డీజే లతో విజయోత్సవ ర్యాలీలు, సభలు నిర్వహించొద్దన్నారు.
ఎన్నికల కోడ్ ముగిసినాక సంబంధిత పర్మిషన్ తీసుకొని నిర్వహించుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సంజీవ రెడ్డి తెలిపారు.



# సర్పంచ్‌గా గెలిపిస్తే..
# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**సర్పంచ్ అభ్యర్థి మునగపాటి నవీన్**

**ప్రచారంలో దూసుకుపోతున్న బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మునగపాటి నవీన్**

**మహేశ్వరం, డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం ప్రజలకు అండగా ఉంటూ వారికి సేవ చేయడమే నా లక్ష్యం అని మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మునగపాటి నవీన్ అన్నారు. మహేశ్వరంలో ఎన్నికల్లో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మునగపాటి నవీన్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయడమే నా లక్ష్యమంటూ ప్రచారం చేస్తూ ప్రజలతో మామేకమై ఆప్యాయంగా పలకరిస్తూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాభివృద్ధి గ్రామ సమస్యలు పని పని చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు.
గ్రామంలో ఎలాంటి సమస్యలు పెండింగ్లో ఉన్న వాటిని పరిష్కారం చేస్తానని నవీన్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సహకారంతో మహేశ్వరానికి బారిగా నిధులు తీసుకొచ్చే అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.
ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తూ గ్రామాభివృద్ధి గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా అన్ని విధాలుగా అండగా ఉంటూ వారిని ఆదు కుంటానని అన్నారు. మహేశ్వరంలో సుడిగాలి పర్యటన చేస్తూ ఇల్లులు తిరుగుతూ ప్రజలను బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నవీన్ కోరారు.








# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**నల్లగొండ,డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):**
రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 10 మండలాలలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న దృష్ట్యా శనివారం ఆమె మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ ,స్వీకరణ( డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్) కేంద్రాన్ని తనిఖీ చేసి ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అంతేకాకుండా స్టేజ్- 2 అధికారులతో మాట్లాడారు.

గ్రామపంచాయతీ ఎన్నికలలో ఫోలింగ్ తో పాటు ,ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి వివాదాలకు, నిర్లక్ష్యానికి తావివ్వొద్దని పోలింగ్, కౌంటింగ్ అధికారులు, సిబ్బందితో చెప్పారు. ముఖ్యంగా పోలైన బ్యాలెట్ ల భద్రత, బాధ్యత పూర్తిగా స్టేజ్ - 2 రిటర్నింగ్ ఆఫీసర్ పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కౌంటింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను,రీ కౌంటింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. రీకౌంటింగ్, ఇతర విషయాలపై సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయానికి కౌంటింగ్ ను ప్రారంభించాలని, ఫలితాల వెల్లడికి జాప్యం చేయవద్దని, ఎవరి అనుమతి కోసం ఆగవద్దని , ఎన్నికల నిబంధనల ప్రకారం రిజల్ట్ వెల్లడి చేయాలని అన్నారు.

పోలింగ్ సిబ్బంది,కౌంటింగ్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ఏ ఒక్క వ్యక్తికి అనుకూలంగా, లేదా పార్టీకి అనుకూలంగా ఉండకూడదని, ఎవరైనా తప్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆదివారం ఎన్నికలు జరగనున్న 10 మండలాల్లోని 250 పోలింగ్ కేంద్రాల లోకేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. స్టేజి-2 ఆర్వోలు కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత పోలైన బ్యాలెట్ పత్రాలను భద్రపరిచే బాధ్యత వారిదేనని, మరుసటి రోజు దగ్గరలోని ఎస్టీవోలో జమ చేసే వరకు వారే భాద్యత వహించాలని తెలిపారు. సుమారు 5000 మంది సిబ్బంది సేవలను 2 వ విడత పోలింగ్ లో వినియోగించుకుంటున్నామని, వెబ్ కాస్టింగ్ తో పాటు, మైక్రో



అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దూరంగా ఉండే పోలింగ్ కేంద్రాలకు ముందుగానే మెటీరియల్‌ను పంపించే ఏర్పాటు చేశామని, అంతేకాక పెద్ద మండలాలైన దామరచర్ల ,నెరేడుగొమ్ము వంటి మండలాలలో పెద్ద గ్రామపంచాయతీలకు జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షణకు నియమించడం జరిగిందని, ఆదివారం నాటి పోలింగ్, కౌంటింగ్‌లను సరైన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని ఆమె వెల్లడించారు.కాగా ఈనెల 14 న 2 వ విడత మిర్యాలగూడ డివిజన్లోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల,మాడుగుల పల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాల్లోని 2418 పోలింగ్ కేంద్రాల పరిధిలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకుగాను 2898 మంది పిఓలు ,3334 మంది ఓపిఓ లను మించడం జరిగింది.మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## గ్రామ పంచాయితీ రెండవ విడత ఎన్నికలకు

# పటిష్ట భద్రతా ఏర్పాటు

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు
- ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు
- దామరచర్లలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ
- ప్రజలు శాంతి యుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ,డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):**
జిల్లాలో రెండవ విడత ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అన్నారు. దామరచర్ల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ భద్రత ఏర్పాట్లు జిల్లా ఎస్పి పరిశీలించి మాట్లాడుతూ..ఈ నెల 14 న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మొత్తం 10 మండలాల్లోని 282 గ్రామ పంచాయితీలలో 2418 పోలింగ్ కేంద్రాలలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రిబుల్ మంగ్లర్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు.

గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు.





ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు,ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియ జేయాలని కోరారు.ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# డిసెంబర్ 15న సిఐటియు జెండావిష్కరణలు చేయాలి

**నల్లగొండ,డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):**
సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా సిఐటియు నాయకులు, కార్యకర్తల ఇండ్లపైన, కార్మికుల పని ప్రదేశాలలో, అడ్డాలలో సిఐటియు జెండాలు ఆవిష్కరణ చేయాలని సిఐటియు రాష్ట్ర మహాసభ ఇచ్చిన పిలుపు మేరకు నల్గొండ పట్టణంలో విస్తృతంగా జండా ఆవిష్కరణ లు చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు.

శనివారం సిఐటియు నల్గొండ పట్టణ సమన్వయ కమిటీ సమావేశం సుందరయ్య భవన్ రుద్రాక్ష ఎర్రయ్య స్మారక హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 31, 2026 జనవరి 1 2 3 4 తేదీలలో విశాఖపట్నం లో సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు



జరుగుతున్నాయని తెలిపారు. ఆ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు నాయకుల, కార్యకర్తల ఇండ్లపైన మరియు కార్మికుల పని ప్రదేశాల లో, అడ్డాలలో సిఐటియు జెండాలు ఎగురవేయాలని మెదక్ లో జరిగిన సిఐటియు రాష్ట్ర మహాసభ పిలుపునిచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేయాలని రాష్ట్ర మహాసభ పిలుపునిచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నవంబర్ 22న తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ,మతోన్మాద విధానాలను అవలంబిస్తున్న బిజెపి స్వాతంత్రానికి ముందు నుండి అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేయాలని చూస్తున్న కుట్ర లను తిప్పి కొట్టాలని కోరారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా జాతీయస్థాయిలో చర్చ జరగడం కోసం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం విశాఖపట్నం కేంద్రంగా జాతీయ మహాసభలు జరగడం శు భపరిణామమని అన్నారు. ఈ మహాసభలలో కార్మికుల పట్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను చర్చించి కార్మిక హక్కుల రక్షణ కోసం



సమరశీల పోరాటాలు నిర్వహించడానికి పలు తీర్మానాలు చేయనున్నట్లు వారు తెలిపారు. జనవరి 19న కార్మిక కర్షక ఐక్యత దినోత్సవాలను గ్రామీణ ప్రాంతాల్లో రైతులను, వ్యవసాయ కార్మికులను, కార్మికులను ఏకం చేసి ఘనంగా నిర్వహించాలని కోరారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి కార్మికులందరికీ కనీస వేతనం 26000 ఉండే విధంగా నిర్ణయించాలని, అసంఘటిత కార్మికులందరికీ సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తూ కార్మిక హక్కులు రక్షణ కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ విధానాలను మార్చుకొని పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దు చేస్తూ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, వివిధ యూనియన్ ల అధ్యక్ష కార్యదర్శులు గంజి నాగరాజు కత్తుల యాదయ్య వెంబడి వెంకన్న, సాగర్ల మల్లయ్య గంజి రాజేష్, భీమనపల్లి శంకర్, మిర్యాల శ్రీవాణి ,అనురాధ, పద్మ, పందుల లింగయ్య బొమ్మకంటి లక్ష్మీపతి,తౌడోజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దారుణంగా స్థానిక సంస్థల ఎన్నికలు

**- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**

**నల్లగొండ,డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):**
చిన్న కాపర్తి బ్యాలెట్ పేపర్ ల విషయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈసీ ని డిమాండ్ చేస్తున్నాం అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా , బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి



లింగయ్య లతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల వేళ జిల్లాలో దారుణాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ నాయకులు చాలా అన్యాయంగా అధికార దుర్వినియోగం చేస్తున్నారు. అధికారులు కూడా కాంగ్రెస్ నాయకుల గుంపులో చేరి అక్రమాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల కోడ్ వున్నప్పుడు ఉద్యోగులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. కానీ అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నాయకులు కలిసి పోయారు.

బిఆరెస్ నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.. కాంగ్రెస్ అంటేనే దౌర్జన్యం, దందాలు కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రతిరోజూ మంత్రులు ఎస్పీ లకు ఫోన్ లు చేసి ప్రత్యర్థి పార్టీల నాయకులను వేధింపులు చేస్తున్నారు. అక్రమ కేస్ లు అరెస్ట్ లు చేస్తున్నారని ఆరోపించారు.పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లు గెల్చేలా కుతంత్రాలు చేస్తున్నారు. అధికారులు మా అభ్యర్థులు గెలిచిన చోట కూడా కాంగ్రెస్ నాయకుల ఒత్తిడిలకు భయపడి ఫలితాలు తారుమారు చేస్తున్నారని అన్నారు.రేపు రెండో విడత పోలింగ్ ఉంది. అధికారులు చటబద్ధంగా వ్యవహరించాలి. మొదటి విడత లో 45 శాతం మంది బి ఆర్ ఎస్ సర్పంచ్ లు విజయం సాధించారు.రాబోయే రోజులు అన్ని బి ఆర్ ఎస్ వే ఎన్నిక ఏదైనా ఇకమీదట గెల్చేది గులాబీ జెండానే ప్రజల గుండెల్లో కేసీఆర్ గూడు కట్టుకున్నారు.రేవంత్ రెడ్డి పనితనం అర్థం అయింది. ఇక కాంగ్రెస్ వల్ల ఏమి కాదు అని ప్రజలకు అర్థం అయింది.ఎన్నో దౌర్జన్యలను ఎదుర్కొని బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పోరాటం చేస్తున్నారు. విజయడంఖా మోగిస్తున్నారని అన్నారు. ఈ కెజిల్లాగ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, కొండూరి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న,.. పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, తిప్పర్తి, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు.. పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు రావుల శ్రీనివాస రెడ్డి, మారగోని గణేష్, గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, జమాల్ ఖాద్రి,.. ఊటుకూరు సందీప్ రెడ్డి,తండు నర్సింహా గౌడ్, కందుల లక్ష్మయ్య,విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున..తదితరులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ కేసులో

# బెయిల్ నిరాకరణ

**ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే**

**ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,డిసెంబరు13 (వార్త వేదిక సూర్య):**
ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్ -రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళు_న్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.



# సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

**వెల్లడించిన దక్షిణమధ్య రైల్వే**

**హైదరాబాద్,డిసెంబర్13(వార్త వేదిక సూర్య):**
సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4, 11, 18 తేదీల్లో సికింద్రాబాద్-అనకాప్లలె(07041), జనవరి 5, 12, 19 తేదీల్లోఅనకాప్లలె- సికింద్రాబాద్ (07042) రైలును నడుపనున్నారు. జనవరి 9,16,23 తేదీల్లో (శుక్ర) హైదరాబాద్-గోరక్‌పూర్ (07075), జనవరి 11, 18, 25 తేదీల్లో (ఆది) గోరక్‌పూర్-హైదరాబాద్ (07076) మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న మచిలీపట్నం- అజ్మీర్ (07274), 28న అజ్మీర్-మచిలీపట్నం(07275) మధ్య ప్రత్యేక రైలును నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేకరైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. చర్లపల్లి-కొల్లాం మార్గంలో నడిచే 07135/07136 ప్రత్యేకరైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 07135 ప్రత్యేకరైలు జనవరి 14, 21తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయల్దేరనుండగా, తిరుగు ప్రయాణంలో 07136 ప్రత్యేకరైలు కొల్లాం నుంచి చర్లపల్లికి బయల్దేర నుందని రైల్వే అధికారులు వెల్లడించారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

**దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక**

**న్యూఢిల్లీ,డిసెంబరు13 (వార్త వేదిక సూర్య):**



మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.



# ప్రజలు ఆశీర్వదిస్తే.. కష్టపడి పనిచేస్తా

**కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు స్వాతంత్ర అభ్యర్థి పెద్ది కృష్ణ మూర్తి గౌడ్**

**దేవరుప్పుల, డిసెంబర్ 13(వార్త వేదిక సూర్య):**
రాజకీయాలకు అతీతంగా దేవరుప్పుల ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి కోసం కష్టపడుతనని దేవరుప్పుల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వాతంత్ర అభ్యర్తి పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ అన్నారు శుక్రవారం పలు కాలనీలో బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికార పార్టీ కోసం శ్రమించిన తను ప్రత్యేక పరిస్థితులలో స్వాతంత్ర అభ్యర్తిగా బరిలోకి దిగిన తనను భారీ మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను కోరినారు వార్డు అభ్యర్థులు తోటకూర రమేష్, చిలుకూరి నర్సయ్య, ఆకుల సంతోష్,తోటకూరి మహేష్, ఉప్పుల పుష్ప, జోగి యాదగిరి, గోడిశాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## విద్యార్థి నాయకుడు రాకేష్ దత్తకు
# కేటీఆర్, ఎంపీ వద్దిరాజు అభినందనలు



హైదరాబాద్: కాలేజీలకు చెల్లించాల్సిన 10వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

పదివేల కోట్ల విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 17వతేదీన ఖమ్మం నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సీయూ)విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త 250 కిలోమీటర్ల మహా పాదయాత్ర శనివారం హైదరాబాద్ చేరుకుంది. ఈ సందర్భంగా రాకేష్ దత్త, ఆయన బృందాన్ని కేటీఆర్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితర ప్రముఖులు అభినందించారు. కేటీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వేల కోట్లు నిధులు ఖర్చు చేసి సమ్మిట్స్,అందాల పోటీలు నిర్వహిస్తున్నది తప్ప విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు మాత్రం చెల్లించడం లేదని మండిపడ్డారు.

ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాలేజీ యజమాన్యాలను ప్రభుత్వం బెదిరింపులకు గురి చేస్తూ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తుండడం శోచనీయమన్నారు. గ్రేస్ మార్కులు కలపాలంటే యజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు కోసం భూములు అమ్ముకొని ఫీజులు కడుతుంటే ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పలుమార్లు హామీ ఇచ్చిన మేరకు ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని ఎంపీ వద్దిరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త మాట్లాడుతూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ ఎక్కే విధంగా డ్రోన్లు వద్దు.. విద్యార్థులకు టాయిలెట్లు, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్స్ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు ఫీజులు చెల్లించలేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫీజు బకాయిల చెల్లింపునకై ఖమ్మం నుండి హైదరాబాద్ వరకు 20 రోజులపాటు పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థుల ఫీజుల బకాయిలను చెల్లించకుంటే నిరాహార దీక్షలు చేపడతామని ఎంపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ సందర్భంగా పాదయాత్ర లో ఖమ్మం నుంచి రాకేష్ దత్తాతో పాటు పాల్గొన్న విద్యార్థి నాయకులు గోనె శ్రీ శ్రీ , ముదిగొండ పవన్ , వాజెడ్ల అనిల్, కల్యాణ్ నేత , పెండెం.జయంత్ యాదవ్ , విమల్ , బావని యోగేందర్, శ్రీను ,అజయ్ చౌదరి , దొంతరవేణి అరవింద్ , బద్దుల శివ , ఏ.చందు , ఏం.ఆదిత్య యాదవ్ , లావుడ్య రాహుల్ సతీష్ , సాయి యాదవ్ సతీష్ తదితరులు ఉన్నారు.





# తలసాని నివాసానికి అఖిలేష్ యాదవ్



హైదరాబాద్: సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షులు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ కు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ నగరానికి వచ్చిన అఖిలేష్ యాదవ్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన నివాసానికి ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం అఖిలేష్ యాదవ్ జూబ్లీహిల్స్ లోని తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులు అఖిలేష్ యాదవ్ కు స్వాగతం పలికారు. తన సోదరులు, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అఖిలేష్ యాదవ్ కు పరిచయం చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీష్ రావు, పలువురు ఎమ్మెల్యేలు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అఖిలేష్ యాదవ్ వెంట ఉన్నారు.




# ఏఐ సహకారంతో బీజేపీని ఓడిస్తాం

- విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా పనిచేస్తాం
- ఎస్ఐఆర్తో యూపీలో 3 కోట్ల ఓట్ల తొలగింపునకు ప్రయత్నం
- ఎన్నికల్లో బీజేపీ గెలవడానికే ఎస్ఐఆర్
- ఏఐ సాంకేతికతతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు
- విజన్ ఇండియా సమ్మిట్లో సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్

హైదరాబాద్: ఉత్తర ప్రదేశ్ లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకొని బీజేపీ పార్టీని ఓడిస్తామని అన్నారు. తాము విభజన రాజకీయాలకు వ్యతిరేకమని, దానికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా విజన్ ఇండియా ద్వారా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. సానుకూల, అభివృద్ధి, ప్రగతిశీల రాజకీయాలే చేస్తామని తెలిపారు.

సమాజ్ వాది పార్టీ అధ్వర్యంలో శనివారం నాడు హైదరాబాద్లో జరిగిన విజన్ ఇండియా సమ్మిట్లో ఆ పార్టీ అధ్యక్షుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ పాల్గొన్నారు. పరిపాలనలో సాంకేతికత వినియోగం, భవిష్యత్తులో సాంకేతికత రూపాంతరం వంటి అంశాలపై యువతలో అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో ఆ పార్టీ అన్ని ప్రధాన పట్టణాల్లో విజన్ ఇండియా సమ్మిట్ లను నిర్వహిస్తోంది. మొదటి సమ్మిట్ బెంగళూరులో నిర్వహించగా.. రెండో సమ్మిట్ హైదరాబాద్ లో నిర్వహించింది.

ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ... రైతులకు, మౌలిక సదుపాయాల కల్పనకు, పట్టణీకరణ, పట్టణాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ట్రాఫిక్ సమస్య పరిష్కారం, ఆరోగ్య, తదితర రంగాల్లో ఏఐ టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వీటిపై సమ్మిట్ లో నిపుణులు అనేక సలహాలు, సూచనలు ఇచ్చారని వివరించారు. ముఖ్యంగా ఏఐ టెక్నాలజీని నేరాలను కట్టడి చేయడానికి ఉపయోగించాలని చెప్పారు. మానవులకు సరైన దృక్పథాన్ని, సానుకూల ఆలోచనలు కలిగించేలా భవిష్యత్తులో ఏఐ టెక్నాలజీ అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో దేశంలోనే అత్యధిక సైబర్ నేరాలు జరుగుతున్నాయని, రోజురోజుకు సైబర్ స్కామ్స్ పెరుగుతూ పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ ఫ్రాడ్ ద్వారా నేరస్తులు కేవడం సామాన్యుల డబ్బులే దోచుకోవడం లేదని, ఐఏఎస్ అధికారులు, జడ్జీల వంటి ఉన్నత స్థాయిల్లో ఉన్న వారిని కూడా మోసం చేస్తున్నారని వివరంచారు. ఏఐ సహకారంతో సృష్టించిన ఫేక్ వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో చెలామణి చేస్తున్నారని అన్నారు. వీటన్నింటినీ ఏఐ టెక్నాలజీని వినియోగించుకొని అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సాంకేతికత వల్ల అందరికీ లాభం జరగాలని ఆకాంక్షించారు.

ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ... ఉత్తర ప్రదేశ్ లో దాదాపు 25 కోట్ల జనాభా ఉందని ప్రభుత్వం చెబుతోందని, ఎస్ఐఆర్ ద్వారా బీజేపీ ప్రభుత్వం సుమారు 3 కోట్ల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందని తెలిపారు.సాంకేతికతను సరిగ్గా వినియోగించుకోక పోవడం వల్ల అనేక ఓట్లు పోతున్నాయని చెప్పారు. ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలవడానికే బీజేపీ ఎస్ఐఆర్ చేపడుతోందని ఆరోపించారు. ఇది ఎస్ఐఆర్ కాదని, ఇది జాతీయ పౌరుల నమోదు (ఎన్ఆర్సీ) ప్రక్రియ అని విమర్శించారు. ఎన్ఆర్సీని నేరుగా చేపట్టలేక ప్రభుత్వం ఎస్ఐఆర్ను వాడుకుంటున్నదని, ఎన్ఆర్సీకి ఎన్ని పత్రాలు అడుగుతారో ఎస్ఐఆర్కి అన్ని పత్రాలు అడుగుతున్నారని అన్నారు. బూత్ స్థాయి అధికారులకు కూడా శిక్షణ ఇవ్వలేదని, దీంతో క్షేత్ర స్థాయిలో అనేక సవాళ్లు, సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఓటు హక్కు కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత కానీ ఓట్లు తొలగించడం కాదని స్పష్టం చేశారు. కాగా, తాము ఇండియా కూటమిలోనే కొనసాగు తామని పునరుద్ఘాటించారు.

# విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విప్లవాత్మక నిర్ణయాలు**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**




హైదరాబాద్: ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో సమూలమైన, విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రెండేళ్ళుగావిద్యారంగాన్ని అత్యున్నత ప్రాధాన్యత అంశంగా గుర్తించి, "విద్యార్థులకు నాణ్యమైన విద్య" అనే లక్ష్యంతో ప్రభుత్వం పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని మంత్రి స్పష్టం చేశారు.

బ్రెయిన్ ఫీడ్ గ్రూప్ ఆధ్వర్యంలో హైటెక్స్లో నిర్వహించిన ఈటీ టెక్ ఎక్స్ – 6వ ఎడిషన్ కార్యక్రమానికి శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారై, మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో మారుతున్న విద్యా ప్రపంచంలో ఈటీ టెక్ ఎక్స్ వంటి వేదికలు అత్యంత అవసరమని,

టెక్నాలజీ–విద్య కలిసి భవిష్యత్తును ఎలా నిర్మించాలి అనే అంశంపై ఆలోచించేందుకు, చర్చించేందుకు ఇవి దిశానిర్దేశం చేస్తున్నాయని అన్నారు.

కుల, మత భేదాలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులందరూ ఒకే క్యాంపస్లో అన్ని సౌకర్యాలతో కలిసి చదువుకునేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు, రాష్ట్రంలోని 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.21,000 కోట్ల పెట్టుబడి, ప్రతి పాఠశాలను 25 ఎకరాల విశాల ప్రాంగణంలో, అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ఏర్పాటు వంటి వాటితోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో, 2024 డీఎస్సీ ద్వారా పది వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, మంత్రి తెలిపారు. 2024 సెప్టెంబర్ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అమలు చేస్తున్నామని, దీనికోసం ప్రభుత్వం సంవత్సరానికి సుమారు రూ.140 కోట్ల వ్యయాన్ని భరిస్తోందని మంత్రి వెల్లడించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.642 కోట్ల వ్యయంతో 59 వేల మౌలిక సదుపాయాల పనులు పూర్తి. పాఠశాలల పరిశుభ్రత, తరగతి గదుల మరమ్మతులు, నిర్వహణ బాధ్యతలను ఏఏపీసీలకి అప్పగిస్తూ సుమారు రూ.146 కోట్ల నిధులు కేటాయింపు. యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు.

ఈ యూనివర్సిటీ ఈ సంవత్సరం నుంచే స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను ప్రారంభించనుందని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి యువతకు తక్షణ ఉపాధి కల్పించడమే లక్ష్యమని అన్నారు. అదే విధంగా, యువత పరిశ్రమలకు తగిన నైపుణ్యాలు నేర్చుకునేలా ఐటీఐలను అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు కూడా తెలంగాణ ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఈ లక్ష్యంతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఇది చారిత్రాత్మక ముందడుగు అని పేర్కొన్నారు. అన్ని చర్యలతో విద్యార్థులకు విస్తృత అవకాశాలు లభిస్తాయని,

యువతకు ఉపాధి అవకాశాలు బలపడతాయని, రాష్ట్రంలో వృత్తి ఆధారిత విద్యకు బలమైన పునాది పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# పశ్చిమ బెంగాల్లో 58 లక్షల ఓట్ల తొలగింపు



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) తొలి దశలో పశ్చిమ బెంగాల్ మొత్తంమ్మీద 58 లక్షలకుపైగా ఓటర్ల పేర్లను జాబితాల నుంచి ఎన్నికల కమిషన్ తొలగించింది. ఎన్యూమరేషన్ పత్రాల సమర్పణకు గురువారం చివరిరోజు కాగా, మరుసటి రోజునే తొలగించిన ఓటర్ల వివరాలు వెల్లడయ్యాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహిస్తున్న కోల్కతా నగరంలోని భబానీపూర్ నియోజవర్గంలో 44,787 ఓట్లను తొలగించింది.

ఈ నియోజవర్గంలో జనవరి నాటికి 1,61,509 మంది ఓటర్లు నమోదు కాగా, ప్రస్తుతం వారిలో చెప్పుకోదగ్గ సంఖ్యలోనే పేర్లను తొలగించింది. మరణాలు, ఓటర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం, డూప్లికేట్ ఓట్లు ఉండడం వంటి కార ణాలను ఎన్నికల కమిషన్ చూపించింది.

ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి ప్రాతినిధ్యం వహిస్తు న్న నందిగ్రాం నియోజకవర్గంలో 2,78,212 మంది ఓటర్లు నమోదు కాగా, వారిలో 10,599 మంది పేర్లను తొలగించింది. తృణమూల్కు స్థావరాల్లాంటి చౌరింగీ సెగ్మెంట్లో అత్యధికంగా 74,553 ఓట్లు, కోల్కతా పోర్టు నియోజకవర్గంలో 63,730 మంది పేర్లను టాలీగంజ్లో 35,309 మంది పేర్లను అధికార్లు తొలగించారు. బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న అసన్ సోల్ సౌత్లో 39,202, సిలిగురిల్లో 31,181 మంది పేర్లు తొలగించారు. జిల్లాల వారీగా విశ్లేషిస్తే దక్షిణ 24 పరగణాల జిల్లాలో అత్యధికంగా 8,16,047మంది ఓటర్లను అధికారులు తొలగించారు.

తృణమూల్కు కంచుకోటలాంటి ఈ నియోజకవర్గం నుంచి ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీ గత ఎన్నికల్లో 7 లక్షల మెజార్టీలో విజయం సాధించడం విశేషం. అత్యల్పంగా బంకురా జిల్లాలోని కొతుల్పూర్ నియోజకవర్గంలో కేవలం 5,678 ఓట్లను మాత్రమే తీసివేశారు. వలసవచ్చిన వారి సంఖ్య అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఎక్కువగా తొలగింపులు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈనెల 16న ముసాయిదా ఓటర్ల జాబితాలను ఈసీ విడుదల చేయనుంది. ఎంతమందిని తొలగించారు, ఎంత మందిని చేర్చారన్న సమాచారం వాటి ద్వారా వెల్లడి కానుంది.

కాగా, 'సర్' నిర్వహించనున్న ఎనిమిది రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ పరిశీలకులను నియమించింది. 'ప్రత్యేక జాబితా పరిశీలకుడు' (స్పెషల్ రోల్ అబ్జర్వ ర్– ఎస్ఓఆర్) పేరుతో శుక్రవారం వీరిని ఎంపిక చేసింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, ఛత్తీసగఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో జరిగే 'సర్'ను వారు పర్యవేక్షించనున్నారు.

వారానికి రెండు రోజుల పాటు సంబంధిత రాష్ట్రాలకు వెళ్లి జిల్లా అధికారులు, రాజకీయ పార్టీల నాయకులను కలిసి సమన్వయం చేయనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఓటర్ల తుది జాబితా ప్రచురించే వరకు వారు ఈ విధుల్లో ఉండనున్నారు.

# ట్రంప్ 'యాంటీ-టెర్రరిజం మూవ్మెంట్

## - వాస్తవం.. లేదా కుట్ర?

డొనాల్డ్ ట్రంప్ గారు 'యాంటీ టెర్రరిజం మూవ్మెంట్ ' అనేదాన్ని తీసుకురాబోతున్నారట. దగ్గర్లో 3000కి పైగా ఉన్న టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్స్ పై గ్లోబల్ క్రాక్ డౌన్ చేయబోతున్నారట. ఈయన ఈ చర్యలు ఎందుకు చేయాలి? ముఖ్యంగా భారత్ కి వ్యతిరేకంగా పని చేసే తీవ్రవాదుల పైనే ఎందుకు మేజర్ యాక్షన్ తీసుకుంటున్నారు? ఇది అమెరికా నుంచి వస్తున్న బ్రేకింగ్ వార్త.

కానీ, మనం చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. మనకు మన అజెండా ఉండాలి. లేకపోతే, ఈ రోజుల సోషల్ మీడియా పవర్ మన జీవితాలను అస్తవ్యస్తం చేసేస్తుంది. ఇది ఒక గొప్ప ఉదాహరణ.

**చరిత్రను గమనించండి: అమెరికా యొక్క పాత నాటకం**

ట్రంప్ పాకిస్తాన్, టర్కీ లాంటి దేశాలతో సన్నిహితంగా ఉంటారు. మరి ఈ తీవ్రవాదుల ఆరిజిన్స్ ఎక్కడో చూడండి – పాకిస్తానే కదా!

ఇదే ప్లాన్, ఇదే డీప్ స్టేట్ ప్లాన్. 1990లలో జార్జ్ హెచ్ డబల్యు బుష్ (అతనూ రిపబ్లికన్ పార్టీదే) పాకిస్తాన్ నాయకులను పిలిచి, "ఆఫ్ఘనిస్తాన్లో సోవియట్ యూనియన్ను ఆపాలి. తాలిబాన్ అనే మూవ్మెంట్ ని తీసుకురా. నీకు ఎంత డబ్బు కావాలో నేను ఇస్తాను, వీళు ్ళ రష్యా పై యుద్ధం చేయాలి" అన్నారు. చేశారు కూడా.

రష్యా 10 ఏళ్ల పాటు పోరాడి వెళ్లిపోయింది. తర్వాత ఏమైంది? ఆ తాలిబాన్ నుంచే ఒసామా బిన్ లాడన్ వచ్చాడు. అతనికి అమెరికాలోనే అకౌంట్స్ ఉండేవి. ఆ తర్వాత 'వార్ ఆన్ టెర్రర్' ప్రకటించి, అతన్ని హతమార్చారు. తాలిబాన్ను తీవ్రవాద సంస్థగా ప్రకటించారు.

**వీళ్ళే డబ్బు ఇస్తారు.. వీళ్ళే కాల్చిపడేస్తారు.. ఇది అమెరికా ప్లాన్**

ఇదే నమూనా ఇప్పుడు కూడా కొనసాగుతోంది. అవుతోంది. ట్రంప్ చెప్పిన 3,000 తీవ్రవాద సంస్థల లిస్ట్ ప్రతి దేశం దగ్గర ఉంటుంది. హాఫీజ్ సయ్యద్, మజూర్ ఆజాద్, రెహ్మాన్ నాక్వి (ముంబై దాడుల సూత్రధారి) ఎవరో మనకు తెలుసు. పాకిస్తాన్ వాళ్ళు రెహ్మాన్ నాక్విని అరెస్ట్ చేసి జైల్లో పెట్టాడని చెప్పారు.

కానీ యావత్ వెస్టర్న్ మీడియా అద్భుతం పాకిస్తాన్ అని పొగిడింది. మూడు నెలల తర్వాత లోకల్ మీడియా రాసింది %-% రెహ్మాన్ నాక్వి భార్య ప్రెగ్నెంట్ గా ఉందట! వాడు జైల్లో ఉంటే భార్య ఎలా ప్రెగ్నెంట్ అవుతుంది? ఆ జైలు వాడి గెస్ట్ హౌస్ లాగా ఉంటుంది. పాకిస్తాన్ కి తీవ్రవాదులు ముఖ్యం. వీళ్ళని ఎవరు పోషిస్తారు? అమెరికా వాళ్ళే!

**కొత్త నాటకం.. పాత కథ!**

ఒక స్టేజీలో, "ఈ 3000 తీవ్రవాద సంస్థలను ఎలిమినేట్ చేసేసాం, గ్లోబల్ క్రాక్ డౌన్ చేసేసాం, హాఫీజ్ సయ్యద్, మజూర్ ఆజాద్ అందరూ పోయారు" అని చెప్పి, తర్వాత కొత్త రకమైన హైబ్రిడ్ తీవ్రవాదం (డాక్టర్లు, ఇంజనీర్లు, మహిళలు) వచ్చిందని ప్రపంచానికి చెప్తారు. మనం నమ్మిస్తారు.

ట్రంప్ చెప్పినట్టుగా, "నేను ఐఎస్ఐఎస్ మూలాలను తుడిపేశాను, అబూబకర్ అల్–బఘ్దాదీని చంపేసాం" అన్నారు. ఐఎస్ఐఎస్ నిజంగానే ఈ భూమి మీద లేదా? వాళ్ళు టర్కీకి వెళ్లారు, ఇస్లామిక్ స్టేట్ కొరేషియన్ ప్రావిన్స్ లో ఉన్నారు, రష్యా మీద దాడులు చేస్తున్నారు. ఇవాళ వాళ్ళు భారత్ దాకా వస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్ లో ఉన్నారు. వాళ్ళకి డబ్బులు ఇస్తే రష్యా వెళ్తారు, మళ్లీ డబ్బులు ఇస్తే ఇక్కడ జమ్మూ కాశ్మీర్లోకి లేదా ఢిల్లీకి వస్తారు.



కాబట్టి, ఇవాళ 3000 తీవ్రవాద సంస్థలను నేను తుడిపేస్తాను అంటే, కొత్తగా ఇంకొక 3000 సంస్థలు రాబోతున్నాయి అనే అర్థం. వాళ్ళందరూ వచ్చి గందరగోళంలో ట్రంప్ టెన్యూర్ అయిపోతుంది. మళ్లీ డెమోక్రట్స్ ఎవరో వస్తారు. ఇదంతా ఒక కొత్త నరేటివ్ను సృష్టించడానికి పాకిస్తాన్, టర్కీ వాళ్ళు వినిపించడానికి.

**మన భద్రతకు ముప్పు ఎక్కడి నుంచి వస్తుంది?**

సిరియాలో అతి పెద్ద తీవ్రవాది ఇవాళ వైట్ హౌస్ కు వచ్చి ట్రంప్ తో లంచ్ చేస్తున్నాడు. "ఎంత హ్యాండ్సమ్ గా ఉన్నావు నువ్వు" అని ట్రంప్ అంటున్నారని వార్తలు వస్తున్నాయి. అలాంటి అమెరికా, అలాంటి సిఐఏ ఏజెంట్లు ఈ ప్రపంచంలో తిరుగుతున్నప్పుడు, ఈ ప్రపంచం సేఫ్ కాదు. ఎప్పుడు ఏమైనా జరగవచ్చు.

ఇప్పుడు వాళ్ళు ఏమంటున్నారంటే, టర్కీ, పాకిస్తాన్ నుంచి ఢిల్లీలో టన్నెల్స్, బంకర్లు నిర్మిస్తున్నారట. ఇదంతా కూడా అమెరికాకు లింక్ అవుతుందా? ఎందుకు చేస్తారు? మీ దేశాన్ని డిస్టెబిలైజ్ చేయాలండి.

ఒక ప్రముఖ పార్టీ ఓపెన్గా మాట్లాడుతోంది "5 లక్షల మంది ఇంటర్నెట్ వారియర్స్ను మేము క్రియేట్ చేస్తున్నాం." వీళ్ళ మూలాలు ఎక్కడో చెప్పమంటే పాకిస్తాన్, బంగ్లాదేశ్. వాళ్ళు డబ్బులు ఇచ్చి, భారత్లోనే రూలింగ్ పార్టీకి వ్యతిరేకంగా పని చేయిస్తున్నారు. 5 లక్షల మంది తీవ్రవాదులకు డబ్బులు ఇచ్చి, సాఫ్ట్వేర్ ఇంజనీర్లను రిక్రూట్ చేస్తున్నారంటే, పరిస్థితి ఎలా ఉంటుంది?

**మనం ఏం చేయాలి?**

సో, ఫ్రెండ్స్, ఇవాళ ఢిల్లీ బ్లాస్టర్, రెడ్ ఫోర్ట్ బ్లాస్టర్ మూలాల్లోకి వెళ్తే, ఇదంతా ఒక ఇంటర్నేషనల్ వ్యవహారంగా కనిపిస్తుంది. భారత్ ఒక ఎమర్జింగ్ ఎకానమీ, అత్యధిక జిడిపి కలిగిన దేశం. అమెరికా ఒక ఫేక్ ఎకానమీ, చైనా ఒక ఫేక్ ఎకానమీ అని ఇవాళ ప్రపంచానికే తెలిసిపోయింది. భారత్ రియల్గా పెరుగుతోంది. ఇది జరగకూడదు, భారత్ ఎదగకూడదు కాబట్టి ఇలాంటి కుట్రలు జరుగుతూనే ఉంటాయి. దీన్ని తిప్పికొట్టడానికి మనం ఏం చేయాలి?

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA · TELUGU DAILY











# రేవంత్ మెస్సీమరైజింగ్

క్రికెట్ మేనియాగా ఉన్న హైదరాబాద్ ఒక్కసారిగా మెస్సీ రాకతో ఫుట్‌బాల్ మెనియాగా మారిపోయింది. మెస్సీ, సిఎం రేవంత్‌రెడ్డి టీం శ నివారం సాయంత్రం ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో ఆడిన ఫుట్‌బాల్ మ్యాచ్ అభిమానులకు కనులవిందు చే సింది. ఆట ఏదైనా ఆదరిస్తాం అన్నట్లుగా హైదరాబాద్ క్రీడాభిమానులు స్నేహపూర్వక మ్యాచ్‌కు సైతం భారీగా తరలివచ్చారు. కోట్లాది అభిమానుల ఆరాధ్య ఫుట్‌బాల్ దిగ్గ జం మెస్సీకి హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. ఆయన రాక అభిమానులను ఉర్రూతలూగించింది. మెస్సీ మెస్సీ అనే స్లోగన్స్‌తో ఉప్పల్ మైదానం దద్దరిల్లింది. సిఎం తో కలిసి మెస్సీ ఐదు నిమిషాలు మ్యాచ్ ఆడినప్పటికీ మె స్సీ స్టేడియంలో 46 నిమిషాల పాటు గడిపి అభిమానుల ను అలరించారు. ఈ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో సిఎం రేవంత్ రెడ్డి జట్టు సింగరేణి ఆర్‌ఆర్ విజయం సాధించిం కప్పు గెలుచుకుంది. సిఎం రేవంత్ రెడ్డి మ్యాచ్‌లో ఒక గోల్ కొట్టగా, మెస్సీ రెండు గోల్ కొట్టారు. అనంతరం జరిగిన పెనాల్టీ షూట్ అవుట్‌లో సింగరేణి ఆర్‌ఆర్ టీం మూడు గోల్స్ కొట్టగా, అందులో సిఎం రేవంత్‌రెడ్డి ఒక గోల్ కొట్టారు. అపర్ణ మెస్సీ టీం పెనాల్టీ షూట్ అవుట్‌లో ఒక గోల్ కొట్టింది.

దీంతో అపర్ణ టీం పై సింగరేణి ఆర్‌ఆర్ టీం విజయం సాధించింది. విజయం సాధించిన జట్టుకు మెస్సీ, సిఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ సంయుక్తంగా అభినందించి, షీల్డ్‌ను అందచేశారు. సుమారు 46నిమిషాలు పాటు మె స్సీ మైదానంలో గడిపారు. మెస్సీతో పాటు ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లూయిస్ వారెజ్, రోడ్రిగో డిపాల్‌లు మైదానంలో అలరించారు. సింగరేణి ఆర్‌ఆర్, అపర్ణ మెస్సీ టిం మ్యాచ్‌లో ఆడేందుకు సిఎం రేవంత్ రెడ్డి 8 గంటల 6 నిమిషాలకు స్టేడియానికి చేరుకోగా, మెస్సీ తరువాత స్టేడియానికి వచ్చారు. మ్యాచ్‌లో సిఎం వేగంగా పరిగెడుతూ ఫుట్‌బాల్ ఆడడంతో స్టేడియం సిఎం సిఎం అంటూ మార్మోగింది. కాసేపు రేవంత్ రెడ్డి తాను సిఎం అన్న విషయాన్ని మరిచి ప్రొఫెషనల్ క్రీడాకారుడిని తలపించం విశేషం. మెస్సీ వస్తూనే అభిమానులకు అభివాదం చేయడంతో స్టేడియం అభిమానుల అరుపుల మధ్య దద్దరిల్లింది. స్టేడియంలోకి రాగానే మెస్సీ ఇరుజట్లతో కరచాలనం చేయడంతో, సిఎం జట్ల మధ్య నిలబడి మెస్సీ కరచాలనం అందుకుని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా అభిమానులు ధరించిన మెస్సీ జెర్సీతో ఉప్పల్ స్టేడియం నీలిరంగుగా మారిపోయింది.

## కోల్‌కతాలో 70 అడుగుల మెస్సీ విగ్రహం

### వర్చువల్‌గా ఆవిష్కరించిన ఫుట్‌బాల్ దిగ్గజం

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' ప్రారంభమైంది. శనివారం మెస్సి కోల్‌కతాకు చేరుకున్నాడు. ఆయనతో పాటు అతడి ఇంటర్ మియామి జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సూవారెజ్ ఇండియాకు వచ్చారు. మెస్సిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఇదే



సందర్భంలో కోల్‌కతాలో 70 అడుగుల మెస్సి విగ్రహావిష్కరణ జరిగింది. ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అతడు అక్కడికి వెళ్లలేక పోయాడు. తన 70 అడుగుల భారీ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి, శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడు సుజిత్ బోస్ తెలిపారు. ఈ 70 అడుగుల విగ్రహం ఫుట్‌బాల్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీని చేతబట్టుకున్న మెస్సీ రూపంలో ఈ విగ్రహాన్ని రూపొందించారు. 2022 ప్రపంచకప్ విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది. మేం మెస్సి మేనేజర్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఈ విగ్రహ నిర్మాణానికి మెస్సి యాజమాన్యం ముందు అనుమతి ఇచ్చింది. ఈ విగ్రహంపై మెస్సి ఎంతో సంతృప్తిగా ఉన్నాడు. ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు. 70 అడుగుల ఎత్తుతో ఇంత భారీ మెస్సీ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ నిర్మాణాన్ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశాం. కోల్‌కతాకు మెస్సీ వస్తుండటంతో అభిమానుల్లో అపూర్వమైన ఉత్సాహం నెలకొంది' మంత్రి సుజిత్ బోస్ అన్నారు.

## నేడు సౌతాఫ్రికాతో మూడో టీ20

### ధర్మశాల వేదికగా టఫ్ ఫైట్

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో రెండో టీ20లో ఓడిన టీమిండియా మరో పోరుకు సిద్ధమైంది. ధర్మశాల వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత్, సౌతాఫ్రికా చెరొక మ్యాచ్ గెలిచాయి. దాంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. పేలవ బౌలింగ్, చెత్త బ్యాటింగ్‌తో రెండో టీ20లో ఓడిన టీమిండియా.. ఆ తప్పిదాలను సవరించుకొని మళ్లీ విజయాల బాట పట్టాలని భావిస్తుండగా.. అదే జోరును కొనసాగించి సిరీస్‌పై పట్టు సాధించాలనే యోచనలో ఆతిథ్య సౌతాఫ్రికా ఉంది. తొలి రెండు మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగియడంతో మూడో టీ20 అయినా రసవత్తరంగా సాగుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. తొలి రెండు టీ20ల్లో దారుణంగా విఫలమైన టీమిండియా ఓపెనర్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గాయం నుంచి కోలుకొని ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇచ్చిన శుభ్‌మన్ గిల్ 4, 0 పరుగులతో తీవ్రంగా నిరాశపర్చాడు. గిల్ కోసం అసాధారణ ప్రదర్శన కనబర్చిన సంజూ శాంసన్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్ పక్కనపెట్టింది. కానీ గిల్ మాత్రం ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం లేదు. సంజూ తర్వాత 14 ఇన్నింగ్స్‌ల్లో ఓపెనింగ్ చేసిన గిల్ ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై చేసిన 47 పరుగులే అత్యధికం. ఈ గణంకాల నేపథ్యంలోనే గిల్‌ను తప్పించి సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా కొనసాగించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ గిల్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ మరో అవకాశం ఇవ్వచ్చు. ఒకవేళ గిల్‌ను తప్పిస్తే మాత్రం సంజూ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ రెండు టీ20ల్లో నిరాశపర్చాడు. భారీ షాట్లతో విరుచుకుపడినా పెద్ద స్కోర్లు నమోదు చేయలేకపోయాడు. మూడో టీ20లో అతను చెలరేగాల్సి ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పరిస్థితి మరి దారుణంగా తయారైంది. గతేడాదిగా అతను తీవ్రంగా తడబడుతున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. నాలుగో స్థానంలో తిలక్ వర్మ పర్వాలేదనిపించాడు.



గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. అక్షర్ పటేల్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేదు. తొలి టీ20లో సత్తా చాటిన హార్దిక్ పాండ్యా.. రెండో మ్యాచ్‌లో నిరాశపర్చాడు. శివమ్ దూబే కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. జితేష్ శర్మ తన వంతు సహకారం అందిస్తున్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తి సత్తా చాటుతున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా పర్వాలేదనిపిస్తున్నా.. అర్ష్‌దీప్ సింగ్ నిలకడలేమి ప్రదర్శనతో జట్టు పరాజయానికి కారణమయ్యాడు. అతను మెరుగ్గా రాణించాల్సి ఉంది.

#### భారత్ తుది జట్టు(అంచనా)

శుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్

#### భారత టీ20 టీమ్

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

## మ్యాచ్ ఆడకుండానే వెనుదిరిగిన మెస్సీ

- కోల్‌కతాలో అభిమానుల ఆగ్రహం
- కుర్చీలు విరగ్గొట్టి హంగామా
- క్షమాపణలు చెప్పిన సిఎం మమతా బెనర్జీ

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటన మొదలయ్యింది. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా





వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గగొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సికి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నాను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ చెబుతున్నాను. సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చేబుతున్నాను' అని ఆమె అన్నారు. కాగా, మరికాసేపట్లో మెస్సి హైదరాబాద్ బయలుదేరుతారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మెస్సితో ఫుల్‌బాల్ ఆడనున్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# దీనస్థితిలో నటి పాకీజా..

ప్రముఖ నటి పాకీజా (వాసుకి) ప్రస్తుతం దీనస్థితిలో ఉన్నారు. ఒక వ ృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. గతంలో ఎన్నో సినిమాల్లో నటించిన ఆమె, సినీ ఇండస్ట్రీకి దూరమైన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోహన్ బాబు, మంచు విష?, పవన్ కళ్యాణ్, చిరంజీవి, నాగబాబు గతంలో ఆర్థికంగా, ఇతరత్రా సహాయం అందించారని ఆమె తెలిపారు. తనకు పింఛనుతో పాటు రైస్ కార్డు ఇస్తా తనకు ఆదరువుగా ఉంటుందని ఆమె ప్రభుత్వాన్ని కోరుతున్నారు.పాకీజా.. 90స్ ఆడియన్స్ కి ఈమె గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. ఒకప్పుడు తెలుగు సినిమాల్లో కమెడియన్‌గా ఓ వెలుగు వెలిగిన నటి ఆమె. అసలు పేరు వాసుకి. అసెంబ్లీ రౌడీ సినిమాలోని పాకీజా క్యారెక్టర్‌తో బాగా ఫేమస్ అయ్యారు. అదే పేరుతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. కామెడీ రోల్స్‌తో అలరించిన సీనియర్ నటి.. ఇప్పుడు దీనస్థితిలో ఉన్నారు. చూసేవారు లేక ఆమె ఒక వ ృద్ధాశ్రమంలో చేరారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం బొబ్బర్లంకలోని ఓ వ ృద్ధాశ్రమంలో వాసుకి ఆశ్రయం పొందుతున్నారు. గతంలో ఎన్నో సినిమాల్లో నటించిన ఆమె.. సినీ ఇండస్ట్రీకి దూరమైన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పూట గడవక భిక్షాటన చేసే పరిస్థితికి వచ్చానని ఆవేదన వ్యక్తం చేసిన వీడియో వైరల్ అయింది.



అయితే ఆమె దుర్భర జీవితం గడుపుతున్న విషయం తెలుసుకున్న శ్రీరామ వ ృద్ధాశ్రమం నిర్వాహకుడు జల్లి కేశవరావు ఆశ్రయం కల్పించారు.వాసుకి మాట్లాడుతూ తనను సినిమా ఇండస్ట్రీకి పరిచయం చేసిన గురువు మోహన్ బాబు కుటుంబం రుణం తీర్చుకోలేనిదన్నారు. ఆయన కుమారుడు మంచు విష? తన పరిస్థితిని తెలుసుకొని నా కళ్లకు ఆపరేషన్ చేయించాడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆయన సోదరులు చిరంజీవి, నాగబాబు రూ. 4 లక్షల ఆర్థిక సాయం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కూడా హెల్ప్ చేశారన్నారు.ఆధార్ కార్డులో అడ్రస్ మార్పునకు శ్రీరామ వ ృద్ధాశ్రమం కేశవరావు సహకరించారని.. ప్రభుత్వం పింఛనుతో పాటు బియ్యం కార్డు మంజూరు చేస్తే తన జీవితానికి ఆదరువుగా ఉంటుందని వాసుకి కోరుతున్నారు. ఆశ్రమంలో ఉంటున్న తోటి వ ృద్ధులకు తన వంతు సేవ చేస్తున్నానని, ఇక్కడకు వచ్చినప్పుడు తన ఆరోగ్యం అంతంత మాత్రంగానే ఉండేదని, ఇప్పుడు కాస్త మెరుగు పడిందన్నారు. తెలుగు ప్రేక్షకుల ఆదరణ, ఆప్యాయతలు మరువలేనివని వాసుకి పేర్కొన్నారు.తమిళనాడుకు చెందిన వాసుకి 1991లో మోహన్ బాబు నటించిన 'అసెంబ్లీ రౌడీ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'మేజర్ చంద్రకాంత్', 'పెదరాయుడు', 'రౌడీగారి పెళ్లాం, 'బ్రహ్మ', 'పుణ్యభూమి నాదేశం' వంటి పలు సినిమాలతో అలరించారు. ఆమె ప్రస్తుత పరిస్థితి తెలుసుకొని సినీ అభిమానులు బాధ పడుతున్నారు.

# ఆరు దేశాలలో 'ధురంధర్' సినిమాపై నిషేధం

రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ధురంధర్. యురి ఫేమ్ ఆదిత్య ధార్ తెరకెక్కించిన ఈ సినిమాలో సారా అర్జున్ కథానాయికగా నటించింది. అలాగే అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, మాధవన్ తదితర స్టారాది స్టార్స్ నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. 'ధురంధర్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ. 300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబడుతున్న ఈ మూవీ గురించి ఒక షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సూపర్ హిట్ సినిమాపై నిషేధం విధించారు. ఒకటి కాదు, రెండు కాదు, ఆరు దేశాలు ఈ సినిమాను నిషేధించాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు ఈ నిషేధాన్ని విధించాయి. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కిన ధురంధర్ మూవీలో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా సన్నివేశాలు ఉండడంతో ఇస్లామిక్ దేశాలు ఈ సంచలన నిర?యాన్ని తీసుకున్నాయి. గతంలో, 'స్కై ఫోర్స్', 'ఫైటర్', 'ఆర్టికల్ 370', 'టైగర్ 3' సినిమాలను కూడ ఈ దేశాలలో నిషేధించారు. అయితే ధురంధర్ చిత్ర బ ృందం తమకు ఆసమస్య రాకుండా శాయశక్తులా ప్రయత్నించింది. కానీ అది సాధ్యం కాలేదు. సెన్సార్ బోర్డు ఈ సినిమా రిలీజ్ కు అంగీకరించలేదు. ఈ సినిమా డిసెంబర్ 5న విడుదలైంది. అప్పటి నుండి, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్లు, భారతదేశంలో రూ. 200 కోట్లు వసూలు చేసింది. ఈ వారాంతంలో ఈ సినిమా మరిన్ని వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. కాగా చాలా సంవత్సరాల తర్వాత ఈ సినిమాతో రణ్‌వీర్ సింగ్ హిట్ కొట్టాడు. ఈ సినిమా అతని కెరీర్‌కు మంచి మైలేజ్ ఇచ్చింది. వివాదాలు ఉన్నప్పటికీ, సినిమాకు భారీ కలెక్షన్లు సాధిస్తున్నాయి.



# ఓటీటీలోకి రాజు వెడ్స్ రాంబాయి..

తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. కొత్త డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ



ప్రేమ కథా చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు హీరో, హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం గమనార్హం. అయినా తమ అద్భుత నటనతో ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించారు. ఇక సిద్దు జొన్నలగడ్డ సోదరుడు చైతన్య జొన్నలగడ్డ విలన్ పాత్రలో బాగా భయపెట్టాడు. ఈ సినిమాలో అతని నటనే హైలెట్ అని చెప్పుకోవచ్చు. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ రూరల్ లవ్ స్టోరీ రూ.17 కోట్ల కు పైగా కలెక్షన్లు రాబట్టింది. థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే వీరి నిరీక్షణకు తెరపడనుంది. రాజు వెడ్స్ రాంబాయి సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో రాజు వెడ్స్ రాంబాయి ఓటీటీ స్ట్రీమింగ్ పోస్టులు దర్శనమిస్తున్నాయి. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన వెలువడవచ్చు.డా. నాగేశ్వర్ పూజారి సమర్పణలో ఈటీవీ విన్ ఒరిజినల్స్, డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్ టేల్స్ బ్యానర్లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. వంశీ నందిపాటి, బన్నీ వాస్ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేశారు. శివాజీ రాజా, అనిత చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు.

# కలెక్షన్స్‌లో బాలయ్య అఖండ తాండవం

నందమూరి బాలక ృష నటించిన 'అఖండ 2' థియేటర్లలో మాస్ తుఫాను స ృష్టిస్తోంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్లతో ప్రారంభమై తొలి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. బాలయ్య నట విశ్వరూపం, హై వోల్టేజ్ యాక్షన్, ఆధ్యాత్మిక ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ షోస్ హౌస్‌ఫుల్‌గా నడుస్తున్నాయి. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.65 నుంచి రూ.80 కోట్ల వరకు గ్రాస్ వసూలు చేసే అవకాశం ఉంది. ఇదే జోరు కొనసాగితే మొదటి వారంలోనే రూ.150 కోట్ల గ్రాస్ దాటే ఛాన్స్ ఉందని టాలీవుడ్‌లో చర్చ సాగుతోంది.బోయపాటి శ్రీను దర్శకత్వంలో నందమూరి బాలక ృష? హీరోగా తెరకెక్కిన ' అఖండ 2 ' థియేటర్లలో భారీ రెస్పాన్స్‌తో దూసుకుపోతోంది. డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్లతో ప్రారంభమైన ఈ సినిమా విడుదలైన తొలి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. మాస్, యాక్షన్, ఆధ్యాత్మిక అంశాలు కలగలిసిన కథనం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా బాలయ్య నట విశ్వరూపం, శివతాండవాన్ని తలపించే హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. థియేటర్ల వద్ద భారీ రష్, హౌస్‌ఫుల్



బోర్డులు, ఫ్యాన్స్ సంబరాలు అన్నీ కలిసి 'అఖండ 2' ఆగమనాన్ని గ్రాండ్‌గా మార్చేశాయి. పెద్ద సినిమాలు ప్రస్తుతం థియేటర్లలో లేకపోవడం కూడా ఈ సినిమాకు కలిసొచ్చిందనే అభిప్రాయం వినిపిస్తోంది.సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్ ప్రభావం కలెక్షన్లపై స్పష్టంగా కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలోనూ షోస్ ఫుల్ అవుతున్నాయని సమాచారం. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ట్రేడ్ అంచనాల ప్రకారం, బుక్ మై షోలో గంటకు సుమారు 10-15 వేల టికెట్లు బుక్ అవుతున్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన ప్రపంచవ్యాప్తంగా 'అఖండ 2' తొలి రోజు గ్రాస్ కలెక్షన్స్ రూ.65 కోట్ల నుంచి రూ.80 కోట్ల వరకు ఉండొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రీమియర్స్ నుంచే ఈ స్థాయిలో బుకింగ్స్ రావడం బాలయ్య కెరీర్‌లో అరుదైన విషయమనే చెప్పాలి. మరోవైపు సాక్నిల్క్ వెబ్‌సైట్ ప్రచారం.. ప్రీమియర్స్‌తో కలిపి ఫస్ట్ డే తెలుగులో రూ.30.75 కోట్లు, కరాటకలో రూ.3.77 కోట్లు, తమిళనాడులో రూ.1.13 కోట్లు, కేరళలో రూ.3లక్షలు, ఎన్నో ఆశలు పెట్టుకున్నరెస్టాఫ్ ఇండియాలో కేవలం రూ.5 లక్షలు మాత్రమే వసూలు చేసింది. ఓవరాల్‌గా చూసుకుంటే 'అఖండ 2' సినిమా ఫస్ట్ డే ఇండియాలో రూ.36.18 కోట్ల కలెక్షన్లు సాధించింది. ఈ కలెక్షన్ల విషయమై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2021లో విడుదలైన 'అఖండ' కూడా కరోనా పరిస్థితుల్లోనే భారీ ఓపెనింగ్ సాధించింది. ఆ సినిమా అప్పట్లో తొలి రోజు సుమారు రూ.30 కోట్ల గ్రాస్ వసూలు చేసి సత్తా చాటింది. ఇప్పుడు సీక్వెల్‌గా వచ్చిన 'అఖండ 2' మాత్రం ఆ మార్క్‌ను చాలా రెట్లు దాటే అవకాశాలు ఉన్నాయని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా మాస్ ప్రేక్షకులు సినిమాను విపరీతంగా ఆదరిస్తుండటంతో వీకెండ్ నాటికి కలెక్షన్స్ మరింత ఊపందుకుంటాయని అంచనా. ట్రేడ్ విశ్లేషకుల మాట ప్రకారం, ఇదే జోరు కొనసాగితే మొదటి వారంలోనే 'అఖండ 2' దాదాపు రూ.150 కోట్ల వరకు గ్రాస్ వసూలు చేసే ఛాన్స్ ఉంది. బాలయ్య-బోయపాటి కాంబినేషన్‌కు ఉన్న నమ్మకం, అభిమానుల్లో ఉన్న ఉత్సాహం, సోషల్ మీడియాలో నడుస్తున్న పాజిటివ్ ప్రచారం ఇవన్నీ కలసి కలెక్షన్లను మరింత పెంచేలా కనిపిస్తున్నాయి. లాజిక్స్ కంటే ఎలివేషన్, మాస్ ఎమోషన్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన బోయపాటి టేకింగ్ బాలయ్య ఫ్యాన్స్‌ను ఫుల్‌గా అలరిస్తోంది.



# ఇండస్ట్రీలో నన్ను తొక్కేశారు..

తల్లి, అక్కా, వదిన ఇతర సహాయ పాత్రలతో తెలుగునాట పాపులర్ అయ్యారు నటి ప్రగతి. హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఆమె.. అనూహ్యంగా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా టర్న్ అయ్యారు. అయినప్పటికీ తన ప్రతిభను నిరూపించుకుని వందలాది చిత్రాల్లో నటించారు ప్రగతి. అయితే గత కొన్నాళ్లుగా ప్రగతి సినిమాలకు దూరమై పవర్ లిఫ్టర్ అవతారం ఎత్తారు. పలు క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించారు శెభాష్ అనిపించుకున్నారు. 50 ఏళ్ల వయసులో మహిళ అయ్యుండి ఎంతో కష్టమైన ఈ పనిని చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సంకల్పం, పట్టుదల ఉంటే వయసు అనేది ఒక నెంబర్ మాత్రమేనని ప్రగతి నిరూపిస్తున్నారు.పవర్ లిఫ్టింగ్‌లో ఇప్పటి వరకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో పతకాలు సాధించిన ప్రగతి.. ఇటీవల టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో నాలుగు పతకాలు కైవసం చేసుకుని సంచలనం స ృష్టించారు. దాంతో ప్రగతి పేరు చిత్ర సీమలో మారుమోగుతోంది. నెల్లూరు జిల్లాకు చెందిన ప్రగతి తన తండ్రి మరణంతో కుటుంబ పోషణ నిమిత్తం డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత మోడలింగ్‌లోకి దిగిన ప్రగతి .. ఆ తర్వాత హీరోయిన్‌గా పలు తమిళ చిత్రాల్లో నటించారు. అనంతరం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారారు. కానీ అనూహ్యంగా సినిమాలకు దూరమైన ప్రగతి పవర్ లిఫ్టర్ అవతారం ఎత్తి షాకిచ్చారు. దీని వెనుక ఏం జరిగింది? సినిమాలను ఎందుకు వదిలేశారు? అన్న దానిపై ఇటీవల ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు ప్రగతి. ఈ వివరాల్లోకి వెళితే..టర్కీలో పతకాలు గెలిచాక నా మైండ్ బ్లాంక్ అయ్యింది. డిస్ట్రిక్ట్, స్టేట్, ఇంటర్ స్టేట్, నేషనల్ గేమ్స్‌లో ఆడాక.. కాంపిటీషన్‌కు వెళ్లడం రావడం అలవాటు అయిపోయింది. ఏ స్టేజ్ మీదకి వెళ్లినా అంచనాలతో వెళ్లను. టర్కీలో విజయం సాధించం, పతకాలు సాధించడం అనేది తీసుకోవడం ఇంకా కలగానే ఉంది. క్రీడలకు ఎంత ఎఫర్ట్ పెడతానో, సినిమాకు కూడా నూటికి నూరు శాతం ఇచ్చాను. ఏ పనిచేసినా 100 పర్సెంట్ ఇస్తాను. సినిమాలలో ఎక్కడో నేను ఎక్స్‌పెక్ట్ చేసిన ప్లాట్‌ఫాం నాకు దొరకలేదు. నా టాలెంట్ నేను చూపించడానికి అవకాశం రాలేదు. అలాంటి కొరత మనసులో ఎక్కడో ఒక చోట ఉంది. ఫలానా క్యారెక్టర్‌కు నన్నెందుకు పట్టించుకోలేదనే బాధ కూడా ఉంది. దానిని నెగిటివ్‌గా ఏం తీసుకోలేదు.. కానీ అది బెంగగానే అనిపించింది. అదెక్కడో మెల్లగా డిప్రెషన్‌లోకి మారుతుందోనని భయపడి ఇటు వైపు వచ్చాయి. అయితే ముందు నుంచి ఫిట్‌నెస్ పరంగా యాక్టీవ్. సినిమాలలో అవకాశాలు తగ్గిపోయాయి. వాళ్లు ఇచ్చేది నాకు నచ్చడం లేదు.. నేను అడిగింది వాళ్లు ఇవ్వడం లేదు. ఆ బాధలో దేవుడి దయ వల్ల నేను కరెక్ట్ ఛానెల్ ఎన్నుకున్నాను అని ప్రగతి తెలిపారు. ప్రగతి అందం ఎప్పుడూ పక్కపక్కనే ఉంటాయి. వెయిట్ లిఫ్టింగ్‌లో పోయేదేం లేదు, ఉన్న అందం ఉంటది. వెయిట్ లిఫ్టింగ్ చేస్తే లావు అయిపోతానేమో, అబ్బాయిలాగా కనిపిస్తానేమో అనుకోలేదు. వెయిట్ లిఫ్టింగ్ వల్ల గతంలో కంటే మానసికంగా స్ట్రాంగ్‌గా తయారయ్యాను. జిమ్ నుంచి వచ్చేటప్పుడు ఎంతో ఆనందంగా ఉంటుందో.. సినిమా సెట్ నుంచి బయటకు వచ్చేటప్పుడు కూడా అంతే ఆనందంగా ఉంటుంది. గతంలో బాధపడుతూ కూర్చొనే దానిని, ఇప్పుడు మొండిగా నాకు నచ్చింది, నేను మాత్రమే చేయగలను అని నన్ను వెతుక్కుంటూ వచ్చినప్పుడు నేను చేస్తాను. తమిళంలో జయం రవి గారి సినిమాలో నెగిటివ్ రోల్ ప్లే చేస్తున్నాను. నన్ను ప్రేమించే స్నేహితులు, గుండెల్లో పెట్టుకుని చూసుకునే కూతురుంది అని ప్రగతి ఎమోషనల్ అయ్యారు.నేను ముందు నుంచే తిండిపోతుని.. ఈ గేమ్‌కి బాగా తినడమే కావాలి. బాగా లావు అయిపోతానని భయపడినా విపరీతంగా కాలరీలు ఖర్చయ్యే ఈ ఆటలో బాగా తినడం నాకు ప్లస్‌గా మారింది. అయితే వర్కవుట్ చేయడానికి కొన్ని గంటల ముందు ఏం తినకూడదు. కడుపు నిండుగా ఉంటే వర్కవుట్ చేయలేను. సాయంత్రం 5 గంటలకు జిమ్‌కి వెళితే.. రాత్రి 8.30కి బయటకు వస్తాను. సినీ పరిశ్రమ కూడా నా విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటోంది. నటీనటులు, మా అసోసియేషన్ కూడా అభినందించింది. ఇండియాలో నా వయసులో స్పోర్ట్స్ ఈవెంట్‌కి వెళ్లినవాళ్లు ఎవరూ లేరు. నన్ను సన్మానించడానికి చాలామంది క్యూలో ఉన్నారు. నాకు నచ్చిన పాత్రలు రావడం లేదని బాధపడుతున్నాను కానీ ఆఫర్స్ వస్తూనే ఉన్నాయి. నాకు క్యారెక్టర్ ఇస్తే ఏమైనా చేయగలను అని నిరూపించాను అని ప్రగతి చెప్పారు.

# తారక్-చరణ్ రంగంలోకి ఒకేసారి!

టాలీవుడ్ బిగ్ స్టార్స్ రామ్ చరణ్-ఎన్టీఆర్ నిన్నటి వరకూ రెస్ట్ మోడ్ లో ఉన్నారు. చరణ్ నటిస్తోన్న -పెద్ది-, తారక్ నటిస్తోన్న కొత్త చిత్రాలు రెండు షూటింగ్ కి బ్రేక్ ఇవ్వడంతో తారలిద్దరు విరామంలో కొనసాగారు. దీంతో ఆ రెండు చిత్రాలకు సంబంధించి ఎలాంటి హడావుడి ఈ మధ్య కాలంలో నెట్టింట చర్చకు రాలేదు. ఈ నేపథ్యంలో హీరోలిద్దరు ఒకేసారి షూటింగ్ మొదలు పెట్టారు. హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో రెండు సినిమా షూటింగ్ లు మొదలయ్యాయి. దీంతో ఆర్ ఎఫ్ సీ అంతా సందడి వాతావరణం అలుముకుంది. -పెద్ది - కి సంబంధించి ఇది కీలకమైన షెడ్యూల్.

జనవరికి ముగించేస్తారా? ఈ షెడ్యూల్ లో కొన్ని కీలకమైన సన్నివేశాలను ప్లాన్ చేశారు. వీలైనంత త్వరగా షెడ్యూల్ పూర్తి చేసి రాజధాని ఢిల్లీలో మరికొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించాలనే ప్లాన్ లో ఉన్నారు. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకున్న తరుణంలో వీలైనంత వేగంగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని బుచ్చిబాబు అండ్ కో పనిచేస్తోంది. జనవరి కల్లా టాకీ మొత్తం పూర్తవుతుందని చిత్ర వర్గాల నుంచి తెలుస్తోంది. తాజా షెడ్యూల్ లో ప్రధాన తారాగణంపై భావోద్వేగాలతో కూడిన సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. అలాగే కొన్ని యాక్షన్ ప్యాక్డ్ సన్నివేశాలు కూడా పూర్తి చేయాల్సి ఉందిట.

చరణ్ పై యాక్షన్ సన్నివేశాలు చాలా రియలిస్టిక్‌గా ఉంటాయని..వాటికోసం చరణ్ బ్యాకెండ్ ఎంతో వర్క్ చేస్తున్నట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి. అలాగే చరణ్



లుక్ కూడా కొత్తగా ఉంటుందని అంటున్నారు. షూటింగ్ తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నట్లు వెల్లడించారు. మ్యూజిక్ స్కోరింగ్, ఎడిటింగ్‌కి సంబంధించిన వర్క్ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారు. చిత్రీకరణ పూర్తయినంత వరకూ వెంట వెంటనే ఆ పనులు కూడా పూర్తి చేస్తున్నారు. మార్చిలో రిలీజ్ తేదీ ఇచ్చిన నేపథ్యంలో టీమ్ ఇలా పరుగుల పెడుతున్నట్లు తెలుస్తోంది.

అలాగే ఎన్టీఆర్ -ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతోన్న షూటింగ్ కూడా ఈరోజు నుంచే రామోజీ ఫిలిం సిటీలో తిరిగి ప్రారంభమైంది. కొత్త షెడ్యూల్ లో తారక్ న్యూలుక్ తో అటెండ్ అవుతున్నాడు. రెండు నెలలు షూటింగ్ కి గ్యాప్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వ్యవధిలో తారక్ మరింత స్లిమ్ గా మారాడు. ఇప్పుడా శరీరాకృతిలో తారక్ పై కీలక యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఇందులో చాలా భాగం షూటింగ్ అంతా నైట్ టైమ్ జరుగుతుందని ఇప్పటికే ప్రచారంలో ఉంది. తారక్ ఎముకులు కొరికే చలిలో చొక్కా విప్పి నటించాల్సిన సన్నివేశాలు కూడా కొన్ని ఉన్నాయని వార్తలొస్తున్నాయి.

దీనికి సంబంధించి మేకర్స్ నుంచి క్లారిటీ రావాలి. అలాగే సినిమాలో ఓ స్పెషల్ ఐటం సాంగ్ కూడా ఉంటుందం టున్నారు. సాధారణంగా పాటలకు..ఐటం పాటలకు ప్రశాంత్ నీల్ దూరంగా ఉంటాడు. కేవలం కథను..పాత్రలను మాత్రమే హైలైట్ చేయడం అతడి ప్రత్యేకత. కానీ ఈసారి మాత్రం ఊపు తెచ్చే ఐంట పాట కూడా ఉంటుందని బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ పాటను కూడా ఎంతో ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నారుట. ఫేమస్ బ్యూటీని రంగంలోకి దించి హడావుడిగా చుట్టేయడం కాకుండా ఎక్కువ సమయం కేటాయించి సాంగ్ షూట్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారుట. ఇదే నిజమైతే? నీల్ కూడా అసలైన కమర్శియల్ మార్గాన్ని ఎంచుకున్నట్లే.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**